




కొణిజర్ల వద్ద రోడ్డుపై నుంచి పొంగిపొర్లుతున్న పగిడేరు వరద

కల్లూరు మండలం చిన్నకోరుకొండిలో వరద ఉధృతికి నీట మునిగిన వరి పొలాలు

వాన.. వరద

- జిల్లాలో భారీ వర్షం
- 8.9సెం.మీ. సగటు వర్షపాతం నమోదు
- సత్తుపల్లిలో అత్యధికంగా 17.5సెం.మీ
- పలు చోట్ల నిలిచిన రాకపోకలు.. నీట మునిగిన పంటలు
- ఆకేరువద్ద నీటిలో పడి మహబూబాబాద్ యువకుడి మృతి

ఖమ్మం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఇటు జిల్లాలోనూ.. అటు ఎగువప్రాంతాల్లో మూడురోజులుగా పడుతున్న భారీ వర్షాలతో వరద పారుతోంది. వాగులు ఉప్పొంగుతున్నాయి. ఈవానాకాలంలో పడిన అతి భారీ వర్షంగా పేర్కొంటున్నారు. ఈ క్రమంలో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఏర్లు, వాగులు జలకళ సతరించుకున్నాయి. బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు జిల్లాలో 8.9సెం.మీ. సగటు వర్షపాతం నమోదవగా.. అత్యధికంగా సత్తుపల్లిలో 17.5సెం.మీల వర్షం పడింది. ఖమ్మంరూరల్ 12.6సెం.మీ., చింతకానిలో 12.4సెం.మీ. నమోదైంది. పలు చోట్ల వాగులు పొంగి ప్రవహిస్తుండగా.. మున్నేరు, ఆకేరుతోపాటు పలు చోట్ల ఏర్లు, వాగులు జలకళ సంతరించుకున్నాయి. పలు చోట్ల ఆర్అండ్‌బీ రహదారులపై వరదనీరు చేరడంతో రాకపోకలు నిలిచాయి. ప్రధానంగా సత్తుపల్లిలో కురిసిన వర్షంతో సింగరేణి ఓపెన్‌కాస్ట్‌లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. సత్తుపల్లి -రాజీవ్‌నగర్ మధ్య వరద నీరుతో రాకపోకలు నిలిచాయి. కొత్తూరు గ్రామంలో ముంపునకు గురైన 18కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. సత్తుపల్లి-వేంసూరు రోడ్డులోని అర్బన్‌పార్కు సిద్ధారం రోడ్డుపై నీరు చేరడంతో రాకపోకలు నిలిచాయి. కొణిజర్ల మండలం పల్లిపాడు -ఏన్కూరు మధ్య తీగలబంజర వద్ద పగిడేరువాగు, వైరా మండలంలో కురిసిన భారీవర్షాలతో పలు వాగులు పొంగడంతో గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రాళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తుండగా.. తల్లాడ మండలంలో బిల్లుపాడు-రామచంద్రాపురం గ్రామాల మధ్య వాగులు పొంగి రాకపోకలు నిలిచాయి. మధిర మండలంలో వైరా నది ఉధృతితో శివాలయంలోకి నీరు చేరింది. ఎర్రుపాలెం మండలం మొలుగుమాడు పెద్దవాగు పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కల్లూరు మండలంలోని చిన్నకోరుకొండి వద్ద చెరువుల్లో నీరు చేరి ప్రవహించడంతో 150ఎకరాల్లో వరి పంట నీటమునిగింది. పెద్ద చెరువు అలుగుపడడంతో తాళ్లూరు-వెంకటాపురం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. చింతకాని

(మిగతా 8వ పేజీలో)

అప్రమత్తంగా ఉండాలి

అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు



ఖమ్మం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : భారీ వర్షాలు పడుతుండటం, వాగులు ఉప్పొంగుతున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలిచ్చారు. ఈ మేరకు హైదరాబాదు నుంచి ఓ ప్రకటన విడుదల చేసిన ఆయన అధికారులకు కీలకసూచనలు చేశారు. వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వాగులు, కాలువకట్టలపై నీటి ప్రవాహంతో రహదారులను ముంచివేస్తే.. రాకపోకలు నిలిపివేయాలని, నీటి పారుదలశాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక చవితి నేపథ్యంలో మండపాల వద్ద విద్యుత్‌తీగలు ప్రమాదాలకు అవకాశం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు.


పెనుబల్లి మండలంలో అలుగుపారుతున్న లంకాసాగర్ ప్రాజెక్టు


చింతకానిలో రహదారి పైనుంచి ప్రవహిస్తున్న వరద


వైరా మండలం వల్లాపురం-పాలడుగు గ్రామాల మధ్య ప్రవహిస్తున్న రాళ్ల వాగు


బోనకల్ మండలం పెద్దబీరవల్లి ఈశాన్య రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరు


ఖమ్మం నగరంలోని ఐటీ హబ్ వద్ద ప్రధాన రహదారిపై నిలిచిన వాననీరు


భద్రాచలం వద్ద గోదావరిలోకి దిగవద్దంటూ మైక్‌లో చెబుతున్న గజ ఈతగాళ్లు



12 గంటలు.. 10 అడుగులు

- భద్రాద్రి వద్ద పెరిగి.. స్వల్పంగా తగ్గిన గోదావరి
- గురువారం రాత్రి 11 గంటలకు 37.1 అడుగులు నమోదు
- నేడు రెండో ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరే అవకాశం
- నీట మునిగిన స్నానఘట్టాలు

భద్రాచలం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ఎగువన కురిసిన భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. గోదావరి నీటిమట్టం 12 గంటల వ్యవధిలో 10 అడుగులు పెరగటం గమనార్హం. గోదావరి వరద వేగంగా పెరుగుతుండటంతో ఆ ప్రభావం కారణంగా భద్రాచలంలోని గోదావరి స్నాన ఘట్టాలు నీటమునిగాయి. గురువారం తెల్లవారుజామున 4 గంటలకు 29 అడుగులు ఉన్న గోదావరి నీటిమట్టం 8 గంటలకు 34.9 అడుగులకు పెరిగింది. 9 గంటలకు 35.8 అడుగులకు, 12 గంటలకు 37.7 అడుగులకు, 3 గంటలకు 38.5 అడుగులకు పెరిగింది. కాగా 4 గంటలకు 38.6 అడుగులకు చేరుకోగా అనంతరం నాలుగు గంటలపాటు నిలకడగా ప్రవహించింది. అనంతరం రాత్రి 8 గంటలకు 38.2, 9 గంటలకు 37.9, 10 గంటలకు 37.5, 11 గంటలకు 37.1 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. కాగా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం నేడు మొదటి ప్రమాద హెచ్చరిక అయిన 43 దాటి, రెండో ప్రమాద హెచ్చరిక 48 అడుగులకు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా భద్రాచలంలోని స్నాన ఘట్టాలు నీట మునగడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, నీటి పారుదల శాఖ ఈఈ జానీలు గోదావరి కరకట్ట వద్ద నుంచి నదీ ప్రవాహ తీరును పరిశీలించారు. ఈ సమయంలో నీటి పారుదల శాఖ అధికారులు గోదావరి ఎంత వచ్చే అంశంపై చర్చించారు. ఇదే సమయంలో మైకు ద్వారా భక్తులు గోదావరిలోకి దిగవద్దంటూ గజ ఈతగాళ్లు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.


భద్రాచలం వద్ద గోదావరి

జై జై గణేషా..


ఖమ్మం కవిరాజ్ నగర్‌లోని ఓ అపార్టుమెంట్‌లో కొలువుదీరిన గణపయ్య మట్టి విగ్రహం

- ఘనంగా వినాయక నవరాత్రులు ప్రారంభం
- వాడవాడలా కొలువుదీరిన గణనాథులు

'జై జై గణేషా.. జై కొడతా గణేషా..' అంటూ భక్తులు గణపయ్యను కొలువుదీర్చారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం వినాయకచవితిని ఘనంగా జరుపుకోగా.. విభిన్న రూపాల్లోని గణనాథుల విగ్రహాలను మండపాల్లో కొలువుదీర్చి తొలిపూజలు చేశారు. పత్రి, పూలతో.. ఆయనకు ప్రీతికరమైన పండ్లు, పిండివంటలను సమర్పించి విఘ్నాలను తొలగించమని కోరుకున్నారు. ఈ క్రమంలో పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా మండపాలను భారీ సెట్టింగులతో ముస్తాబు చేశారు. - ఖమ్మం ఖానాపురం హవేలి, ఆంధ్రజ్యోతి

కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలి

- ఉన్నత లక్ష్యం పెట్టుకుని.. సాధనకు కృషి చేయాలి
- సోషల్ మీడియాతో సమయాన్ని వృథా చేసుకోవద్దు
- మిషన్ వాత్సల్య పీఎం కేర్స్ కార్యక్రమంలో కలెక్టర్
- చిన్నారులకు పోస్టాఫీస్ డిపాజిట్ పుస్తకాల అందజేత


చిన్నారులకు పోస్టాఫీస్ డిపాజిట్ పుస్తకాలను అందిస్తున్న కలెక్టర్

ఖమ్మం కలెక్టరేట్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ఎక్కడ ఉన్నా... ఏం చదివినా... కష్టపడే తత్వం అలవరుచుకున్నప్పుడే అనుకున్నది సాధిస్తామని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మిషన్ వాత్సల్య కార్యక్రమంలో భాగంగా పీఎం కేర్స్ పథకం కింద పిల్లలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పిల్లలకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, కొవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు పీఎం కేర్స్ కింద రూ.10లక్షల పోస్టల్ డిపాజిట్, వారి చదువు, కెరీర్ పరంగా స్థిరపడే విధంగా ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించామన్నారు. జిల్లాలో కొవిడ్ బారిన పడి తల్లిదండ్రులను కోల్పోయిన 13మంది పిల్లలను గుర్తించినట్లు, వారి పేర రూ.10లక్షల పోస్టల్ డిపాజిట్ చేసినట్లు, ఈ మొత్తం వారికి 23 ఏళ్లు నిండగానే డ్రా చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం అందించిన ఈ డబ్బును వృథా చేయక ఉపాధికల్పనకు, అభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలన్నారు. భిన్న కుటుంబ నేపథ్యం, వివిధ స్థాయిలో ఉన్నా, ఎక్కడ ఉన్నా, ఏం చదివినా కష్టపడే తత్వం ఉన్నప్పుడే మంచి ఫలితం ఉంటుందన్నారు. కష్టం ఎప్పుడు వృథా కాదని, సులభంగా వచ్చింది ఏదైనా ఎక్కువ రోజులు నిలవదన్నారు. కాలం ఎంతో విలువైందని, పోయిన కాలం ఎన్నటికీ తిరిగి రాదన్నారు. జీవితంలో ఏది సాధించాలన్నా కష్టపడాలని అనుకున్న లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ వారికి ఉద్బోధించారు. సోషల్ మీడియా నియంత్రణగా ఉపయోగించాలని, సోషల్ మీడియాతో సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. డబ్బు నిర్వహణ, ఎక్కడ ఎలా పెట్టుబడి పెట్టాలనే అవగాహన కలిగి ఉండాలని, డబ్బును పొదుపుగా ఖర్చుపెడుతూ అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్లు భద్రపర్చుకొనే ఫోల్డర్, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనకు సంబంధించి పుస్తకం, పోస్టల్ డిపాజిట్ పుస్తకాలను పిల్లలకు కలెక్టర్ అందజేశారు. అనంతరం కలెక్టర్.. చిన్నారులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రాం గోపాల్‌రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ కమిటీ ఛైర్ పర్సన్ భారతి రాణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి విష్ణువందన, సంక్షేమశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



వేములవాడకు ఈవో రమాదేవి

- బదిలీ ఉత్తర్వులు జారీ చేసిన దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి
- నేడు భద్రాద్రి ఆలయ ఈవోగా దామోదర్‌రావు బాధ్యతల స్వీకరణ

భద్రాచలం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఎల్.రమాదేవిని వేములవాడ దేవస్థానం ఈవోగా బదిలీ చేశారు. ఈ మేరకు గురువారం జీవో నెంబర్.347ను రాష్ట్ర దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ జారీచేశారు. గత రెండేళ్లుగా భద్రాచలం దేవస్థానం ఈవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎల్.రమాదేవిని ఇటీవల గృహనిర్మాణశాఖ కార్యదర్శిగా బదిలీ చేశారు. ఈ క్రమంలో భద్రాచలం ఆర్డీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న కె.దామోదర్‌రావును దేవస్థానం ఈవోగా బదిలీచేశారు. ఈ క్రమంలో అనూహ్యంగా స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవికి గతంలో జారీచేసిన ఉత్తర్వుల స్థానంలో ప్రభుత్వం తాజాగా వేములవాడ దేవస్థానం ఈవోగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీచేసింది. గతంలో సైతం వేములవాడ దేవస్థానం ఈవోగా కొద్దికాలంపాటు రమాదేవి పనిచేశారు. తాజా ఉత్తర్వుల నేపథ్యంలో వేములవాడ రాజన్న దేవస్థానం ఈవోగా రమాదేవి బాధ్యతలు చేపట్టనున్నారు. కాగా కె.దామోదర్‌రావు శుక్రవారం దేవస్థానం ఈవోగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

పంచాయతీ ఓటర్ల 'ముసాయిదా' సిద్ధం

- కార్యాలయాల్లో ప్రదర్శనకు పెట్టిన అధికారులు
- వచ్చే నెల 2న తుది జాబితా ఖరారు


ముదిగొండ మండలంలో ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తున్న అధికారులు

ఖమ్మం కలెక్టరేట్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాను సిద్ధం చేసిన అధికారులు గురువారం అన్ని పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శనకు పెట్టారు. జిల్లాలో 571 పంచాయతీల్లో.. గ్రామాలవారీగా ఓటర్ల వివరాలను సిద్ధం చేసిన అధికారులు ముసాయిదా జాబితాను అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రదర్శనకు పెట్టిన ముసాయిదా జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించనున్నారు. శుక్రవారం జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించి, శనివారం ఎంపీడీవోల ద్వారా మండలస్థాయిలో సమావేశాన్ని నిర్వహిస్తారు. అదేరోజు ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి 31న జిల్లా పంచాయతీ అధికారి సమక్షంలో వాటిని పరిష్కరిస్తారు. సెప్టెంబరు 2న తుది జాబితాను ప్రకటించనున్నారు.

5,214 పోలింగ్ కేంద్రాలు

గతంలో 579 పంచాయతీలు ఉండగా తాజాగా 571 పంచాయతీలుగా తేల్చారు. మొత్తం 5,214 వార్డు స్థానాలుగా మార్పులు చేశారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 579 పంచాయతీలు ఉండేవి. అందులో కల్లూరు మునిసిపల్‌గా మారడంతో నాలుగు పంచాయతీలు అందులోకి వెళ్లాయి. దాంతో పాటు 35 వార్డు స్థానాలు కూడా పురపాలికలో విలీనమయ్యాయి. పోలింగ్ కేంద్రాల సంఖ్య గతంలో 5,214గా లెక్కతేల్చారు. వీటిపై కూడా అభ్యంతరాలను స్వీకరించి ఆగస్టు 2న తుదిజాబితాను ఖరారు చేస్తారు.

ఆర్టీసీ డిపోల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- ప్రయాణికులకు మెరుగైన సేవలందించేలా కృషి
- రీజినల్ మేనేజర్ సరిరాం
- సత్తుపల్లి డిపో ఆకస్మిక తనిఖీ



సత్తుపల్లిరూరల్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): డిపోల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తున్నామని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎ.సరిరాం పేర్కొన్నారు. గురువారం ఆయన సత్తుపల్లి ఆర్టీసీ డిపోను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించడంతో పాటు గ్యారేజీలో వాహనాల పనితీరు, ఉద్యోగుల పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ భారీవర్షం కారణంగా రీజియన్‌లో 15ప్రాంతాల్లో బస్సులను నిలిపి వేయగా మధ్యాహ్నం తర్వాత పునరుద్ధరించామన్నారు. డిపోల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రయాణికుల కోసం అదనపు ప్లాట్‌ఫారంల ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. సత్తుపల్లిలో మరుగుదొడ్లు శుభ్రంగా ఉండటం లేదని విలేకరులు ప్రశ్నించగా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, బస్టాండ్లను పరిశుభ్రంగా ఉంచినప్పుడే ప్రయాణికులు ఎక్కువగా వస్తారని, ఆదిశగా పనిచేయాలని అసిస్టెంట్ మేనేజర్ పీ.విజయశ్రీను ఆదేశించారు. అదేవిధంగా ప్రధాన రహదారి నుంచి బస్టాండ్ లోపలికి వచ్చే మార్గం ఇరుకుగా ఉందని, యాచకుల సమస్యతో పాటు ప్రైవేట్ వాహనాలను అడ్డంగా పార్కింగ్ చేస్తున్నారనే విషయాన్ని ఆర్ఎం దృష్టికి తీసుకెళ్లగా సమస్యలు రాకుండా చూడాలని ఉద్యోగులకు సూచించారు. ఆయన వెంట డిప్యూటీ ఆర్ఎం మల్లయ్య, మధిర డిపో మేనేజర్ శంకరరావు, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్, ఎంఎఫ్ చక్రవర్తి ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

» ట్రెయినీ కలెక్టర్ సౌరభ్‌శర్మ



మాట్లాడుతున్న ట్రెయినీ కలెక్టర్ సౌరభ్‌శర్మ

సుజాతనగర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ సూచించారు. గురువారం సుజాతనగర్ మండలంలోని నాయకులగూడెంలో మహిళా సంఘాల పనితీరును ఆయన పరిశీలించారు. దీనిలో భాగంగా మండల కేంద్రంలోని నాయకులగూడెం వెంకటేశ్వర గ్రామ సమాఖ్య సభ్యులతో కలసి ముచ్చటించారు. మహిళా సంఘాల ఏర్పాటు, పొదుపులు, అప్పులు, చెల్లింపుల వాటి గురించి సంఘ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. సంఘంలో లావాదేవీలు, చెల్లింపులు సజావుగా సాగడానికి సంఘ సభ్యులు తీసుకుంటున్న వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయం రాంబాబు, సీసీ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

30 మంది మావోయిస్టుల లొంగుబాటు

చర్ల, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ పోలీసులు ఎదుట గురువారం 30 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ సందర్భంగా ఎస్పీ జితేందర్ యాదవ్ మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన లాల్‌వర్రాట్ కార్యక్రమంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా నేడు 30మంది మావోయిస్టులు లొంగిపోయారని తెలిపారు. వీరిలో పార్టీ సభ్యుల నుంచి డీవీసీఎం క్యాడర్ వరకు మావోయిస్టులున్నారన్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టు పార్టీ జరిపిన పలు ఘటనల్లో వీరంతా నిందితులని ఎస్పీ పేర్కొన్నారు. ఈ అందరిపై సుమారు రూ.80లక్షల రివార్డు ఉందని, ఈ నగదును వారికే అందజేస్తామని, మావోయిస్టులు లొంగిపోవాలని ఎస్పీ సూచించారు.

టీచర్‌ని హత్య చేసిన నక్సల్

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లాలో గురువారం మావోయిస్టులు రెచ్చి పోయారు. ఇన్‌ఫార్మర్‌గా వ్యవహరిస్తున్నాడని ఆరోపిస్తూ బర్సే లక్ష్మణ్ (36) అనే టీచర్‌ని హత్య చేశారు. సుకుమా జిల్లా సిల్గేర్ గ్రామంలో లక్ష్మణ్ టీచర్‌గా పని చేస్తున్నాడు. గురువారం అర్ధరాత్రి లక్ష్మణ్ ఇంటికి చేరుకున్న మావోయిస్టులు మాట్లాడాలని బయటకు పిలిచి కత్తులతో పొడిచి హత్య చేశారు. పోలీస్ ఇన్‌ఫార్మర్‌గా వ్యవహరిస్తుందుకే హత్య చేసినట్లు మావోయిస్టులు లేఖను వదిలారు. ఈ ఘటనతో గ్రామంలో భయాందళనలు మొదలయ్యాయి.

ప్రాజెక్టులు... నిండుకుండలు..



వైరా రిజర్వాయర్

తాలిపేరుకు భారీ వరద

చర్ల, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు తాలిపేరు ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు గురువారం ఉదయం ప్రాజెక్టు 24 ఎత్తి 64వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు ప్రస్తుత నీటి మట్టం 72.50 మీటర్లు కాగా, ఇన్‌ఫ్లో 64 వేల క్యూసెక్కులుగా ఉందని ఉందని డీఈ తిరుపతి తెలిపారు.

కిన్నెరసాని జలాశయం 2గేట్లు ఎత్తివేత

పాల్వంచ రూరల్ : పాల్వంచ మండలంలోని కిన్నెరసాని జలాశయానికి ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు వరద ప్రవాహం భారీగా చేరుతోంది. గురువారం జలాశయం నీటిమట్టం 404.90 అడుగులకు పెరిగింది. ఇన్‌ఫ్లో 10 వేల క్యూసెక్కుల చొప్పున నీరు చేరుతుండటంతో 2గేట్లను ఎత్తి 10వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. కిన్నెరసాని జలాశయానికి నీరుపెరుగుతుండటంతో రైతులు వాగులు దాటవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ప్రాజెక్టు ఈఈ వెంకటేశ్వరరావు, డీఈ రామకృష్ణ, ఏడీఈల పర్యవేక్షణలో నీటిని విడుదల చేయడం జరిగింది.



కిన్నెరసాని జలాశయం

20అడుగులు దాటిన వైరా నీటిమట్టం

వైరా : వైరా రిజర్వాయర్ నీటిమట్టం గురువారం సాయంత్రానికి 20అడుగులు దాటి ఉధృతంగా పొంగి ప్రవహిస్తుంది. రిజర్వాయర్ పరివాహక ప్రాంతం నుంచి 9700 క్యూసెక్కుల వరదనీరు ఇన్‌ఫ్లోగా ఉంది. రిజర్వాయర్ ఐదు అలుగుల నుంచి ఆవరదనీరు నది ద్వారా అవుట్‌ఫ్లోగా ఉంది. దాంతో వైరా నది పరవళ్లు తొక్కుతుంది. బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు వైరాలో 114.2మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీని పూర్తిస్థాయి నీటిమట్టం 18.3అడుగులు మాత్రమే. వర్షాలు, వరదలు ఇలాగే ఉంటే నీటిమట్టం మరింత పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. దాంతో వైరా నది లోతట్టు గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

మా ప్రాణాలు కాపాడారు..!

» కామారెడ్డి వరద బాధితులను కాపాడిన ఖమ్మం కంట్రోల్ రూం

» కలెక్టర్‌కు, కంట్రోల్‌రూం సిబ్బందికి బాధితుల కృతజ్ఞతలు



కామారెడ్డి జిల్లా యాదారం గ్రామంలో ఎన్డీఆర్‌ఎఫ్, రెస్క్యూ బృందం కాపాడిన గ్రామస్థులు

ఖమ్మం కలెక్టరేట్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): 'సార్ నా పేరు రమేష్. మాది కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం యాదారం గ్రామం. నిన్న బుధవారం 27న వచ్చిన వరదల్లో మాగ్రామ చెరువుకు భారీగా వరద చేరింది... 11.30 నుంచి 12గంటల సమయంలో ఆకస్మికంగా వచ్చిన వరదకు తొమ్మిది మంది వరదల్లో చిక్కుకున్నారు.. వారిని కాపాడిన ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు, అక్కడి కంట్రోల్ రూం సిబ్బంది, ఎన్డీఆర్‌ఎఫ్, రెస్క్యూ బృందానికి పోలీసులు, కామారెడ్డి కలెక్టర్‌కు కృతజ్ఞతలు' ఇవీ వరద నుంచి బయటపడిన బాధితులు గురువారం ఖమ్మం కలెక్టర్‌కు, కంట్రోల్‌రూం సెల్‌నెంబర్‌కు పంపిన సందేశం.

ఇంతకీ ఖమ్మం కంట్రోల్ రూం ఏంటి .. కామారెడ్డిలో వదర బాధితులను కాపాడడమేంటను కుంటున్నారా? వాస్తవమే కామారెడ్డిలో వచ్చిన వరదల్లో చిక్కుకున్న తొమ్మిది మంది బాధితులను ఖమ్మం కలెక్టరేట్ కంట్రోల్ రూం కాపాడింది.. ఇక్కడి సిబ్బంది అంకితభావంతో పనిచేయడం వల్ల అక్కడి బాధితులు సురక్షితంగా బయటపడగలిగారు.. ఆ మనకెందుకు లే అని ఊరుకుని ఉండిఉంటే అక్కడి వారి ప్రాణాలు గాలిలో కలిసిపోయేవని.. కంట్రోల్ రూం సిబ్బందిని పలువురు అభినందిస్తున్నారు.

అంతా గణేష్ చతుర్థి పండుగలో నిమగ్నమై ఉండగా కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం యాదారం గ్రామంలో చెరువుకు వరదపోటెత్తింది.. ఒక్కసారిగా నీళ్లు చుట్టుముట్టడంతో అక్కడి గ్రామస్థులు వరదలో ఇరుక్కుపోయారు. కాపాడాలంటూ 9502363435 నెంబర్ నుంచి ఖమ్మం కలెక్టరేట్ కంట్రోల్ రూంకి కాల్ వచ్చింది.. మేడం ఎన్‌హెచ్ 44 రోడ్డుకు తీవ్రమైన వరద వస్తోందని ఒక కాల్ వచ్చింది.. మరి కొద్ది క్షణాలకే 9502200101 నెంబర్ నుంచి మరో కాల్ చేసి నాపేరు వికాస్ బీబీపేట మాది. మా చెరువుకు నీళ్ల వచ్చి నీళ్లలో చిక్కుకున్నాం. కాపాడండి అంటూ వేడుకున్నారు. అయితే ఇది కామారెడ్డి జిల్లా కాదు. ఖమ్మం కలెక్టరేట్ అని కంట్రోల్‌రూం సిబ్బంది ముందు వారికి సమాధానం చెప్పారు. అయినా సహాయం చేస్తామంటూ వారికి హామీ ఇచ్చారు. ఆ తర్వాత ఖమ్మం పోలీస్ కంట్రోల్ రూంకి వచ్చిన సమాచారాన్ని తొలుత కామారెడ్డి పోలీసులు, ఆ తర్వాత కామారెడ్డి కలెక్టరేట్‌కు అందించారు. దాంతో అక్కడి పోలీసులు , అధికారులు హుటాహుటీన సదరు ప్రదేశానికి వెళ్లారు. అక్కడి ఎన్‌హెచ్ 44పై పొక్లెయిన్లతో రోడ్డుకు అడ్డం వేసి వరదనీటిని నిలిపివేయగలిగారు. ఆ తర్వాత యదాదారం గ్రామానికి ఎన్డీఆర్‌ఎఫ్ , రెస్క్యూ బృందాలు చేరుకున్నాయి... సాయంత్రం వరకు వరదలో చిక్కుకున్న ఆ తొమ్మిది మందిని అక్కడి బృందాలు కాపాడాయి. దీంతో బాధితులు గురువారం ఉదయం ఖమ్మం కలెక్టర్‌కు, కలెక్టరేట్ కంట్రోల్ రూంకు వాట్సప్ వాయిస్ మెసేజ్‌ను పంపించి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఆన్‌లైన్‌లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో ఖమ్మం కంట్రోల్ రూం నెంబర్ కనిపించడంతో దానికి కాల్ చేశామని... తమ జిల్లా కాకపోయినా స్పందించిన అధికారులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఖమ్మం కంట్రోల్ రూం సిబ్బంది తమ జిల్లా కాకపోయినప్పటికీ అక్కడి వారిని అప్రమత్తం చేయడంలో చూపిన చొరవను కలెక్టర్ అనుదీప్ ప్రత్యేకంగా అభినందించారు.



ఖమ్మంలో నిర్విరామంగా పనిచేస్తున్న కంట్రోల్ రూం సిబ్బంది

సన్నగిల్లిన బెండాలపాడు గ్రామస్థుల ఆశలు

» సీఎం గృహ ప్రవేశాలు చేస్తారన్న ఆశలపై నీళ్లు » పనులు విరమించి తరలిపోయిన యంత్రాలు



నిర్మానుష్యంగా బెండాలపాడు వీధులు

చంద్రుగొండ, ఆగస్టు 28: ముఖ్యమంత్రి బెండాలపాడు పర్యటన వాయిదాలు పడుతుండటంతో బెండాలపాడు గ్రామస్థులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. ఈనెల 21న ముఖ్యమంత్రి బెండాలపాడులో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించాల్సి ఉండగా, ఆ పర్యటన వాయిదా పడింది. ఆసమయంలో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. అయితే తిరిగి ఈ నెల 30న పర్యటన ఉంటుందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో పాటు అధికారపార్టీ స్థానిక నాయకులు ప్రచారం చేస్తూ వచ్చారు. ఆమేరకు చంద్రుగొండ, దామరచర్ల వద్ద ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, బహిరంగ సభ ఏర్పాట్లు తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ పనులను ఎమ్మెల్యే సైతం రెండు రోజులు పర్యవేక్షించి సీఎం 30న బెండాలపాడు వస్తున్నారని ప్రకటించారు. దీంతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులలైన ఆదివాసీలు ఆనందించారు. అయితే అదేసమయంలో అధికారులు మాత్రం సీఎం పర్యటన, ఏర్పాట్లపై అధికారికంగా ఆదేశాలు లేవంటూనే ఉన్నారు. అధికారుల మాటే నిజమన్నట్లుగా హెలిప్యాడ్, బహిరంగ సభ ప్రాంతాల్లో పనులు చేస్తున్న యంత్రాలు తరలిపోతున్నాయి. దాంతో ఇళ్ల లబ్ధిదాలరులతో పాటు అధికార పార్టీ క్యాడర్‌లోనూ తీవ్ర నిరుత్సాహం అలుముకుంది.

అడవిని ఆనుకొని అభివృద్ధికి ఆమడదూరంలో దశాబ్దాలుగా జీవనం సాగిస్తున్న ఆదివాసిల గ్రామం బెండాలపాడు సీఎం పర్యటన ప్రకటనతో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. దాదాపు 90 శాతం ప్రజలు పూరి ఇళ్లల్లోనే ఇప్పటికీ జీవనం సాగిస్తున్నారు. వారి దీన స్థితిని గమనించిన ఎమ్మెల్యే జారె పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆమేరకు రాష్ట్రంలోనే వేగంగా నిర్మాణాలు జరుగుతున్న గ్రామంగా బెండాపాడు గుర్తింపు పొందింది. దాంతో సీఎం స్వయంగా వచ్చి గృహప్రవేశాలు చేస్తానని ఎమ్మెల్యేకి తెలిపారు. ఆమేరకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. 21కి ముందు వారం రోజుల పాటు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. జిల్లా యంత్రాంగంతో పాటు ఎమ్మెల్యే జారె నిత్యం గ్రామంలో ఏర్పాట్లు పర్యేక్షించగా మంత్రి శ్రీనివాసరెడ్డి గ్రామంలో ఏర్పాట్లు పరిశీలించారు. కాగా నేడు గ్రామంలో నిశబ్ధం ఆవరించింది.

గిరిజన గ్రామాల అభివృద్ధికి కార్యాచరణ

» కలెక్టర్ అనుదీప్

» పీఎం ధర్తీ అభాజన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ శిక్షణ ప్రారంభం



ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ అనుదీప్

ఖమ్మంకలెక్టరేట్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 63 మంది మాసర్లకు మూడురోజుల శిక్షణ గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ గిరిజనుల వికాసానికి, సామాజిక ఆర్థిక అభివృద్ధికి పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం రూపొందించిందన్నారు. రాబోయే 5సంవత్సరాల్లో జిల్లాలో 9 మండలాల పరిధిలో 35గ్రామాల్లో ఈకార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. గ్రామాల లోని గిరిజన జనాభాకు అందుబాటులో ఉన్న వనరులు పరిశీలించి ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో గిరిజన ప్రజలతో మమేకం అవుతూ, వారికి అవసరమైన వసతులు, సౌకర్యాల కల్పన గురించి ప్రతిపాదనలు అందించాలన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం క్రింద ఆసక్తి గల గిరిజనుల ఇంటిపై సోలార్ విద్యుత్ ప్యానెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి కుటుంబానికి గ్యాస్ కనెక్షన్ ఉండేలా చూడాలని, సమగ్ర శిక్ష అభియాన్ క్రింద పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి ఆయుష్మాన్ కార్డు అందించాలని, అవసరమైన చోట అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.రొటీన్ కార్యక్రమంలా కాకుండా, గిరిజనులకు కావాల్సిన సదుపాయాలు, వసతులు వారే నిర్ణయించుకొనే విధంగా వారికి సులభతరం చేయాలన్నారు. కార్యక్రమంలో గిరిజనుల సమస్యలు తెలుసుకొని, నిజాయితీగా, నిస్వార్థంగా, అంకితభావంతో ప్రతి గిరిజనుడికి విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో, అన్ని శాఖల సమన్వయంతో కృషి చేస్తానని అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఎన్. విజయలక్ష్మీ, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ పుష్పలత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మరో చోట కుప్పకూలింది..

విప్పలమడక వద్ద ధ్వంసమైన వైరా రిజర్వాయర్ కాలువ గైడ్‌వాల్



కుప్పకూలి నామరూపాలు లేకుండా పోయిన గైడ్‌వాల్

వైరా, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): వైరా రిజర్వాయర్ ప్రధాన ఎడమకాల్వ లింగన్నపాలెం బ్రాంచ్ కెనాల్ ఆధునికీకరణ పనుల్లో భాగంగా నిర్మించిన సిమెంట్ గైడ్‌వాల్ గురువారం తెల్లవారుజామున మరోచోట కుప్పకూలింది. 15రోజుల కిందట ఇదే లింగన్నపాలెం బ్రాంచ్ కెనాల్‌లో దాదాపు వందమీటర్ల సిమెంట్ గైడ్‌వాల్ కూలిపోగా.. ఆ అవశేషాలను అధికారులు బయటపడేశారు. ఇదే సమయంలో విప్పలమడక వద్ద కల్యాణ మండపానికి ముందుభాగంలో ఇప్పుడు మళ్లీ రెండో చోట 50మీటర్ల దూరం సిమెంట్ గైడ్‌వాల్ ధ్వంసం కావడంతో.. ఈ నిర్మాణంలో నాణ్యతపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 15రోజుల కిందట కూడా విప్పలమడక వద్దనే వందమీటర్ల సిమెంట్ గైడ్‌వాల్ కూలిన సమయంలో ఆర్‌అండ్‌బీ రోడ్డు కింద ఉన్న తూముల్లోనుంచి భారీగా వచ్చిన వరదనీటి ఒత్తిడికి అవి కూలిపోయాయని రైతులంతా భావించారు. దాన్ని మరిచిపోకముందే ఇప్పుడు మళ్లీ 50మీటర్లు సిమెంట్ గైడ్‌వాల్ కూలిపోవడంతో రైతులు పనుల్లో నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రిజర్వాయర్ కుడి, ఎడమకాల్వల రెండోదశ ఆధునికీకరణ పనుల్లో భాగంగా లింగన్నపాలెం బ్రాంచ్ కెనాల్‌లో 1.2కిలోమీటర్ల దూరం రెండువైపులా సిమెంట్ గైడ్‌వాల్స్ నిర్మించారు. ఇప్పుడు కుప్పకూలిపోతుండటంతో మిగిలిన గైడ్‌వాల్ నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

భారీ వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

» జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య

» కొణిజర్ల మండలంలో పంటలు పరిశీలన

కొణిజర్ల, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఎవరూ ఎరువులు వేయొద్దని, పురుగులమందులను పిచికారీ చేయొద్దని ఖమ్మం జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ రైతులకు సూచించారు. గురువారం ఆయన కొణిజర్ల, మల్లుపల్లి వాగుల పరిధిలోని పంటలను పరిశీలించారు.మూడురోజుల నుంచి వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయని, రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మిరపవేసే రైతులు తొందరపడొద్దని, వర్షాలు తగ్గే వరకు మిరపసాగు చేపట్టవద్దని సూచించారు. పత్తిలో నీరు నిల్వఉండకుండ చూసుకోవాలని, నీరు నిల్వ ఉండటం వలన వేరుకుళ్ల, కాండం కుళ్ల వచ్చే అవకాశం ఉందన్నారు. వర్షాలు తగ్గిన తర్వాతనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. రైతులు కరెంట్ మోటార్ల వద్ద జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పెసర, పత్తి, మిరపలో నీరు నిల్వ ఉండకుండ కాల్వలు చేసి నీటిని బయటకు పంపాలన్నారు. ఈ సందర్భంగా పలువురు పెసర సాగు చేసిన రైతులు.. పంట మొత్తం దెబ్బతిన్నదని, తమను ఆదుకోవాలని విన్నవించారు. జిల్లా వ్యవసాయాధికారి వెంట మండల వ్యవసాయాధికారి బాలాజి, ఏఈవో కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అలుగు పోసింది.. చేపల షికారు సాగింది..

గురువారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో సత్తుపల్లి పట్టణంలోని తామర చెరువు అలుగుపారింది. దీంతో స్థానికులు అక్కడికి వలలు, దోమతెరలతో షికారు చేశారు. వారంతా రెయిన్‌కోట్లు ధరించి చేపలు పట్టేందుకు రావడంతో ఆ ప్రాంతం కళకళగా మారింది.

- సత్తుపల్లిరూరల్, ఆంధ్రజ్యోతి



తామర చెరువు అలుగులో చేపలు పడుతున్న స్థానికులు

ఆటో డ్రైవర్‌పై పోక్సో కేసు

ఖమ్మంరూరల్, ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి): రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఓఆటోడ్రైవర్ పై పోక్సో కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలో ఒక గ్రామం నుంచి ఆటోలో ప్రయాణిస్తున్న బాలికపై డ్రైవర్‌అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమెను లోబర్చుకునే ప్రయత్నం చేశాడు. అది గుర్తించిన బాలిక ఆటోలో నుంచి కిందకు దూకి తల్లి దండ్రులకు సమాచారం అందిం చింది. తల్లి దండ్రులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు రూరల్ పోలీసులు తిరుమలాయపాలెం మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ మట్టారాముపై పోక్సోకేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

దాడి ఘటనపై కేసు నమోదు

ఖమ్మంక్రైం,ఆగస్టు28(ఆంధ్రజ్యోతి): దాడి ఘటనలో బీఆర్‌ఎస్ కార్పొరేటర్ భర్త, కొడుకు తోపాటు మరో ఇద్దరిపై ఖమ్మం త్రీటౌన్ పోలీస్టేషన్‌లో గురువారం రాత్రి కేసునమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని 49వ డివిజన్ గణేష్‌నగర్ పరిసర ప్రాంతాల్లో భారీవర్షాలకు ఇళ్లలోకి నీరు చేరింది. దీంతో కాంగ్రెస్ నాయకుడు సాయికిరణ్ ఈవిషయం మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మేయర్ సిబ్బందిని పంపించి నీరు బయటకు వెళ్లేలా కాలువను శుభ్రం చేయిస్తున్నారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన కార్పొరేటర్ తోట గోవిందమ్మ, భర్త రామారావు, కొడుకు రమేష్‌తో పాటు మరికొందరు సాయికిరణ్‌ను దుర్భాషలాడుతూ దాడి చేశారు. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసినట్లు త్రీటౌన్ పోలీసులు తెలిపారు.

బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరులకు నివాళి

ఖమ్మంరూరల్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులోని తమ్మినేని సుబ్బయ్య భవనంలో గురువారం బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మానికి చెందిన సత్తినపల్లి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సుధర్శన్‌రెడ్డి, జిల్లా నాయకులు పి.సంగయ్య, నంద్రా ప్రసాద్ పాల్గొన్నారు

యూరియా కోసం రైతుల రాస్తారోకో

ఇల్లెందుటౌన్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు రాస్తారోకో నిర్వహించారు. గురువారం ఇల్లెందులోని ప్రభుత్వ వైద్యశాల సెంటరులో రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సుమారు గంటపాటు జరిగిన రాస్తారోకో వల్ల వాహనాలు స్తంభించిపోయాయి. రాస్తారోకో సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, పోలీసు అధికారులు రైతులకు నచ్చచెప్పి రైతులతో మాట్లాడి ఆందోళనను విరమింపచేశారు. అనంతరం యూరియా సరఫరా చేసే వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. రైతులు యూరియా అందడం లేదంటూ ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖాధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. రైతుల ఆందోళనకు మద్దతుగా సీపీఎం నాయకులు, ప్రజాపంథా నాయకులు ఆందోళనలో తదితరులు పాల్గొన్నారు.



గుండెపోటు వచ్చిన వ్యక్తిని కాపాడిన ప్రభుత్వ వైద్యులు

అత్యవసర చికిత్సతో నిలిచిన ప్రాణం

మణుగూరు,ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి): మణుగూరు ఏరియా ఆసుపత్రికి గుండెపోటుతో వచ్చిన ఓ రోగిని అత్యవసర చికి త్సలు నిర్వహించి అతని ప్రాణాన్ని వైద్యులు కాపాడిని సంఘటన గురువారం చోటు చేసుకుంది. మణుగూరు పట్టణ ప్రాంతంలోని శేషగిరి నగర్‌కు చెందిన ఎ శ్రీనివాస్ తీవ్రమైన చాతినొప్పితో ఆసుపత్రికి చేరుకున్నాడు ఇతన్ని పరీక్షించిన డాక్టర్ మూర్తి సాయిమోహన్ వెంటనే అత్యవసర చికిత్స అక్యూట్ మయెకార్డియల్ ఇన్‌జక్షన్ (ఎంఐ) అందించి ప్రాణాలను కాపాడారు. కరోనరీ రిపర్ఫ్యూషన్ విజయవంతం అయిందని వైద్యులు తెలిపారు. తర్వాత ఎలాంటి రక్తస్రావ సమస్యలు లేకుండా రోగిని ఆ గంటల గోల్డెన్ విండోలో పీసీఐసెంటర్‌కు తరలించినట్లు వైద్యులు పేర్కొన్నారు. దీంతో ఏరియా ఆసుపత్రిలో అత్యవసర గుండెపోటు చికిత్సలు కూడా అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ ఆసుపత్రిలో ఇంతటి వెసులు బాటును కల్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారికి ప్రత్యేక ధ న్యవాదాలు తెలిపారు. కాగా రోగి కుటుంబ స భ్యులు అత్యవసర సేవలందించి ప్రాణాలను కాపాడిన డాక్టర్ సాయి మోహన్, సిస్టర్ ఉమాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు షురూ

ఖమ్మం స్పోర్ట్స్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని సర్దార్‌పటేల్ ఇండోర్ స్టేడియంలో అండర్-15 బాలుర, బాలికల రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభమయ్యాయి. నగరంలో నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న పోటీలలో తొలిరోజు క్వాలిఫైయింగ్ పోటీలను నిర్వహించారు. క్వాలిఫైయింగ్ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా 288 మంది క్రీడాకారులు పాల్గొనగా వారిలో 44 మందిని మెయిన్‌డ్రాకు ఎంపిక చేయగా, మెయిన్‌డ్రా విభాగానికి ఇప్పటికే 130 మంది క్రీడాకారులు హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు మెయిన్‌డ్రా పోటీలు నిర్వహిచనున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నాటి వీరభద్రం, సెక్రటరీ వింజనంపాటి చంద్రశేఖర్ తెలిపారు.


పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత వసతి, భోజన ఏర్పాట్లను కల్పించినట్లు తెలిపారు. తొలిరోజు పోటీలను జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ బాధ్యులు జట్ల శ్రీను, సిరిపురపు సుదర్శన్, రవిమారుత్, యుగంధర్, కొంగర శ్రీనివాస్, దుదుకూరి సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి, చావా వెంకటేశ్వరావు తదితరులు ఉన్నారు.

ఆదాయం పెంచేలా కార్యాచరణ రూపొందించాలి

» కలెక్టర్ జితేష్ వి పాటిల్


మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

బూర్గంపాడు, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రజలకు అదనపు ఆదాయం, ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్‌ను రూపొందించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం మం డల పరిధిలోని మోరంపల్లిబంజర గ్రామపంచాయతీ పరిధిలో గల జింకలగూడెం గ్రామం వద్ద సీతారామ కాలువ పక్కన ఉన్న నీటిపారుదల శాఖ భూమిలో నూతనంగా ఏర్పాటు చేయు మోడల్ డెమో ఫామ్ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ డెమో ఫామ్‌ను ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనే దానిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ డెమో ఫామ్‌లో కూరగాయల సాగు, మట్టితో ఇటుకల తయారీ యూనిట్, వెదురు, వాక్కాయ కంచె, క్వాయిల్ యూనిట్ షెడ్, సోలార్ డ్రైవర్ ఏర్పాటు చేయడంతో పాటు మునగ చెట్లు పెంచే విధంగా ప్రణాళికలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కేఆర్‌కేవీ ప్రసాద్, ఆర్‌ఐ నరసింహరావు, సీతారామకాలువ ఏఈ సందీప్, ఎంపీవో బాలయ్య, ఏపీవో విజయలక్ష్మి, ఏపీఎం హేమంతిని, పంచాయతీ కార్యదర్శి భవాని పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

భద్రాచలం, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): గణేష్ నవరాత్రుల సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనోత్సవానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన ఏర్పాట్లును చేయడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు. గురువారం గోదావరి నది, కరకట్ట వద్ద జరుగుతున్న నిమజ్జనోత్సవ ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఎన్న అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తూ ప్రమాదకరంగా మారుతున్న క్రమంలో పరిసర ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరి నది ప్రవాహన్ని వీక్షించేందుకు కరకట్ట మీదకు ఎవరూ రాకూడదని సూచించారు.


సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ రోహిత్‌రాజ్

ముఖ్యంగా రాత్రి సమయాల్లో కరకట్ట మీద ఎవరైనా సంచరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కరకట్ట పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్, సీఐ నాగరాజు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

క్రీడలతోనే దేశానికి ప్రాతినిధ్యం

» జాతీయ స్థాయిలో రాణిస్తున్న భద్రాద్రి జిల్లా క్రీడాకారులు » నేడు జాతీయ క్రీడా దినోత్సవం



కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, ఆగస్టు28(ఆంధ్రజ్యోతి): క్రీడలతోనే దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం కలుగుతుందని, క్రమ శిక్షణతో పట్టుదలతో కఠోరంగా శ్రమిస్తూ వివిధ క్రీడా వేదికలను ఎంచుకుంటూ అత్యుత్తమ ప్రదర్శన కనబరిస్తే పతకాలు వాటంతట అవే వస్తాయి. స్థానిక ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ శ్రమిస్తే క్రీడా పతకాలు సాధించి, క్రీడా రిజర్వేషన్ పొంది ఉపాధి పొందేందుకు విద్యార్థులకు క్రీడలు ఎంతగానో దోహదపడుతున్నాయి. దేశంలో దినదినాభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో భద్రా ద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు ప్రత్యేక ఖ్యాతిని సంతరించుకున్నారు. క్రీడాకారుల గనిగా పేరున్న భద్రాద్రి జిల్లాను రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు పొందుతూ వివిధ క్రీడల్లో బాల, బాలికలు, మహిళలు, పురుషులు రాణిస్తున్నా నేపథ్యంలో హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ స్పోర్ట్స్ డే పై ప్రత్యేక కథనం .


మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన డీవైఎస్‌వో కార్యాలయ ఉద్యోగులు (ఫైల్)

జాతీయ స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు రాణిస్తూ వారి హవా కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక క్రీడా పాలసీని అమలు చేస్తున్న నేపథ్యంలో జిల్లాలో మారుమూల గ్రామాల్లో క్రీడాకారులను వెలికితీస్తూ అత్యుత్తమ శిక్షణను అందించి పతకాలు సాధించేలా పోత్సహిస్తున్నారు. అందులో భాగంగా జిల్లాలోని కొత్తగూడెం, అశ్వారావుపేట, ఇల్లందు, పినపాక, భద్రాచలం శాసన సభ్యుల సహకారంతో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. వాటిలో ముఖ్యంగా 19వ జాతీయ యూత్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ -2025లో కరకగూడెం మండలానికి చెందిన క్రీడాకారిణి తోలం శ్రీతేజ(కాంస్య పతకం), 38వ జాతీయ లెవల్ అథ్లెటిక్స్ క్రీడల్లో 400 మీటర్స్ రిలే విభాగంలో మాలోత్ సింధు(కాంస్య పతకం) అండర్-18 బాలికల విభాగంలో రోడ్డు ఈవెంట్ తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ స్థాయిలో సైకిల్ విభాగంలో స్రవంతి(బంగారు పథకం), మహారాష్ట్రల్లో జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ సాఫ్ట్ బాల్ పోటీల్లో జి.నికిత(కాంస్య పతకం) వ్యక్తిగత విభాగాల్లో సాధించారు. అదేవిధంగా ఇటీవల హైదరాబాద్‌లో ముగిసిన ఎస్‌జీఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ వాలీబాల్ టోర్నమెంట్-2025లో భద్రాద్రి జిల్లా బాలుర జట్టు తొలి స్థానంలో నుంచి బంగారు పతకం కైవసం చేసుకుంది. అదేవిధంగా గత ఏడాది 2024-25 సీఎం కప్ క్రీడల్లో ఓవరాల్ చాంపియన్‌గా 27 పతకాలలో భద్రాద్రి జిల్లా నిలవడం గర్వకారణం.

క్రీడాకారులను ప్రోత్సహిస్తాం: డీవైఎస్‌వో పరంధామరెడ్డి

క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం వేసవి క్రీడా శిక్షణ శిబిరాల సంఖ్యను ఈ ఏడాది 15 నుంచి 35 శిబిరాలను ఏర్పాటు చేశాం. జిల్లాలో రూ.65.60లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో అన్ని విభాగాల క్రీడా పరికరాలను కొనుగోలు చేసి క్రీడా అసోసియేషన్ బాధ్యుల సమక్షంలో, క్రీడాకారులకు, కోచ్‌లకు అందజేశాం. అంతర్జాతీయ స్పోర్ట్స్ డే సందర్భంగా వివిధ క్రీడా అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగులకు పోటీలను నిర్వహించి పథకాలు సాధించిన వారికి ప్రశంసా పత్రాలు, బహుమతులను శుక్రవారం స్పోర్ట్స్ డే సందర్భంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో అందజేస్తున్నాం.

క్రీడల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తొలిసారి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర క్రీడల మంత్రి వాకిటి శ్రీహరికి ప్రస్తుత క్రీడా నివేదికను అందించాము. రానున్న రోజుల్లో భద్రాద్రి క్రీడా హబ్‌గా ఆవిర్భవించనుంది.

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండి

» బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా

చుంచుపల్లి, ఆగస్టు28(ఆంధ్రజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వచ్చే నెల 10, 11వ తేదీల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. గురువారం భద్రాద్రి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వద్ది రాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు హరిప్రియనాయక్, మెచ్చా నాగేశ్వరరావు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని, అత్యధిక సీట్లు పార్టీ అభ్యర్థుల గెలుపున కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలే తమ ఓటుతో బుద్ధి చెబుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలు గెలుపు కోసం , ఉప ఎన్నికలు వస్తే వాటిని ఏ విధంగా ఎదుర్కొవాలో వంటి అంశాలపై నియోజకవర్గం సమావేశం ఉంటుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రేగా కాంతారావు

అందులో భాగంగానే వచ్చే నెల 3న హైదారాబాద్‌లో కేటీఆర్ సమక్షంలో భద్రాద్రి జిల్లా నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు ఉంటాయన్నారు. ఈ క్రమంలోనే కొత్తగూడెం, భద్రాచలం, పినపాక నియోజకవర్గాలలో నిర్వహిస్తున్నామని 10వ తేదీన కొత్తగూడెం, భద్రాచలంలో 11వ తేదీన పినపాక నియోజకవర్గం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రోటో కాల్ పాటించలేదని, సీనియర్ నాయకులను వేదికపై పిలవలేదని నాయకులు ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు బత్తుల వీరయ్య, కాపు సీతాలక్ష్మీ, రమాకాంత్, కర్నే మురళి, బొందుగుల శ్రీధర్, తెలంగాణ సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

జీతం ఇక్కడ.. ఉద్యోగం మరోచోట

» డిప్యూటేషన్‌తో పాల్వంచ పాఠశాలలో విధులు

» అనంతారం జిల్లా పరిషత్ పాఠశాలలో సాగని చదువులు

» ఆందోళనలో విద్యార్థులు » పట్టించుకోని అధికారులు

కరకగూడెం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటుకు దీటుగా విద్య బోధన అందిస్తున్నామని పాఠశాలల ప్రారంభానికి ముందు బడిబాట కార్యక్రమంలో అధికారులు తెలుపుతున్న మాటలు ఆచరణలో సాధ్యం కావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఒక ఉపాధ్యాయురాలు ఉద్యోగం ఒక్కడే చేయాలి కానీ జీతం ఇక్కడ తీసుకుంటూ మరోచోట విధులు నిర్వహిస్తుంది. మండలంలోని అనంతారం జిల్లా పరిషత్ పాఠశాలలో ఫిజికల్ సైన్స్‌గా పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు జూన్‌లో డిప్యూటేషన్ పేరుతో పాల్వంచ కేటీపీఎస్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. దాంతో ఇక్కడ విద్యార్థులకు చదువులు సాగడం లేదు. పేరుకు అనంతారం జిల్లా పరిషత్ పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు కానీ విధులు మాత్రం పాల్వంచలో చేస్తున్న సంఘటన ఇక్కడ చోటు చేసుకుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తక్షణమే అనంతారం జిల్లా పరిషత్ పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలుగా నియమించాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై హెచ్‌ఎం కరణ్‌ను వివరణ కోరగా.. జూన్‌లో ఇక్కడ నుంచి డిప్యూటేషన్‌పై వెళ్లడం జరిగిందని పలు మార్లు ఉన్నత అధికారులకు దృష్టికి తీసుక పోవడం జరిగిందన్నారు.


పాఠశాల ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

యువకుడి ఆత్మహత్యాయత్నం

దమ్మపేట, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి) : ఓయువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన దమ్మపేటలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన యువకుడు ముజి చంగస్(22) దమ్మపేటలో కొంతకాలంగా ఫ్యాన్సీస్టోర్‌ను నిర్వహిస్తున్నాడు. మధ్యాహ్న సమయంలో ఇంటికి వెళ్లి కత్తితో చేతిని పీక కోసుకున్నాడు. ఇంకా షాపునకు రావడం లేదని మరొక యువకుడు ఇంటికి వెళ్లి చూడగా గడియ పెట్టి పిలిచిన పలక పోవడంతో తలుపులు పగల కొట్టి వెళ్లిచూడగా చంగస్ అపస్మారక స్థితిలొ పడిపోయిఉన్నాడు. వెంటనే 108లో సత్తుపల్లి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఆత్మాహత్యాయత్నానికి గల కారణాలు తెలియ రాలేదు. ఈవిషయం పై ఎస్ఐ సాయికిషోర్ రెడ్డిని వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

ఆకేరులో పడి యువకుడి మృతి

తిరుమలాయపాలెం, ఆగస్టు28(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆకేరునదిలో ప్రమాదవశాత్తు పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామానికిచెందిన చిదుమల ఆదెమ్మ చిన్నకుమారుడు మునేష్(25) మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. తన పెద్దకొడుకు, కోడలితో కలిసి ఆటోలో మంగళవారం రాత్రి సమయంలో చిలుక్కోయలపాడుకు బయలుదేరారు. ఈక్రమంలో రాకాసితండా బ్రిడ్జి సమీపానికి రాగానే రోడ్డుపై బురద ఉండడంతో ఆటో నెమ్మదిగా వెళుతున్న క్రమంలో ఒక్కసారిగా మునేష్ ఆటో లోనుంచి కిందకు దూకాడు. నడుచుకుంటూ రాకాసితండావైపు వెళుతూ వాగుదాటే ప్రయత్నం చేయగా గల్లంతయ్యాడు. కుటుంబ సభ్యులు గాలించినా అచూకీ లభించలేదు. కాగా కుటుంబసభ్యులు బుధవారం ఉదయం స్థానిక పోలీసుస్టేషన్‌లో మునేష్ తప్పిపోయాడని ఫిర్యాదు చేశారు. పోలీసులు, కుటుంబ సభ్యులు మరోసారి గాలించినా అచూకీ దొరకలేదు. కాగా గురువారం మునేష్ ఆకేరు సమీంపలో చెక్‌డ్యాం వద్ద శవమై కనిపించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్టు ఎస్ఐ జగదీష్ తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి ...


అక్తర్‌పాషా(ఫైల్)

సత్తుపల్లిరూరల్, ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ షాక్‌కు గురై చికిత్స పొందుతూ ఓ లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన హైదరాబాద్‌లో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. ఖమ్మం అర్బన్ పరిధిలోని ముస్తఫానగర్‌కు చెందిన లారీడ్రైవర్ షేక్ అక్తర్‌పాషా (49) ఈనెల 15న సత్తుపల్లి మండలం తాళ్లమడలోని పీవీఆర్ రైస్‌మిల్‌కు రైస్ లోడింగ్ నిమిత్తం ఏపీ 16టీడీ 9788నంబర్ గల లారీతో స్నేహితుడు అయిన లారీ డ్రైవర్ కోలా నరసింహారావుతో కలిసి వచ్చాడు. మిల్ ప్రాంగణంలోని లారీని పార్కింగ్ చేస్తున్న క్రమంలో అక్తర్‌పాషాను మార్జిన్ లైట్ చెప్పాలని డ్రైవింగ్ చేస్తున్న నరసింహారావు కోరారు. ఈ క్రమంలో లారీ క్యాబిన్‌కు 11కేవీ విద్యుత్ వైర్లు తగలడంతో అక్తర్‌పాషా లారీ ఎక్కే క్రమంలో విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. వెంటనే అతడిని 108లో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం, అక్కడి నుంచి హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. పరిస్థితి విషమించి బుధవారం అక్తర్‌పాషా మృతి చెందాడు. మృతుడి మేనమామ షేక్ ఘనీ సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

'పుచ్చలపల్లి' మేనల్లుడు చంద్రశేఖర్‌రెడ్డి ఆత్మహత్య

» కాశీ నుంచి తిరిగి స్వస్థలానికి వెళ్తూ.. ఖమ్మంలో రైలు కింద పడి బలవన్మరణం



ఖమ్మంక్రైం ఆగస్టు28(ఆంధ్రజ్యోతి): సీపీఎం వ్యవస్థాపక సభ్యుడు దివంగత పుచ్చలపల్లి సుందరయ్యకు స్వయానా చెల్లెలి కుమారుడు (మేనల్లుడు) దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి (77) ఖమ్మంలో రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. ఏపీలోని నెల్లూరునగరంలోని బాలాజీనగర్‌కు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి ఓప్రైవేటు చిట్‌ఫండ్ కంపెనీలో జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహించి రిటైర్డు అయ్యాడు. సేవాగుణంతో ఉన్న అతను పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు. గత 25 ఏళ్ల క్రితం భార్య మృతి చెందడంతో అప్పటి నుంచి ఆయన ఒంటరిగా ఉంటున్నాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలుండగా వారు చదువులు పూర్తి చేసి ప్రస్తుతం అమెరికాలో ఉంటున్నారు. ఒంటరిగా ఉంటున్న ఆయన కొన్నాళ్లు నెల్లూరులో నివసించారు. తర్వాత కొన్నేళ్ల క్రితం అమెరికాలోని కుమార్తెల దగ్గరకు వెళ్లాడు. అమెరికాలో వాతావరణం పడకపోవడంతో ఇండియాలోనే ఉంటానని అక్కడి నుంచి తిరిగి వచ్చాడు. నెల్లూరులో కొంత కాలం ఉండి అక్కడకూడా ఉండలేక ఉన్న ఇంటిని అమ్మి హైదరాబాదులోని ఓ వృద్ధాశ్రమంలో చేరాడు. అక్కడ అన్ని మంచిగా ఉండడంతో అందరితో కలిసి మెలిసి ఉండేవాడు. గత 15రోజుల క్రితం తాను ఉంటున్న వృద్ధాశ్రమాన్ని ఖాళీచేసి కాశీ వెళుతున్నానని తిరిగి అక్కడి నుంచి తనసొంతూరు నెల్లూరు వెళ్తానని చెప్పి కాశీ వెళ్లాడు. కాశీ పర్యటన ముగించుకుని తిరిగి నెల్లూరు వెళుతున్నానని తన దగ్గర బంధువు మనుమడు వరుసయ్యే అతనికి మంగళవారం తెలిపాడు. మంగళవారం రాత్రి సమయంలో ఖమ్మం రైల్వేస్టేషన్‌లో దిగిన ఆయన బుధవారం తెల్లవారుజామున 3-30గంటల సమయంలో ఖమ్మం రైల్వేస్టేషన్ సమీపంలో గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్ కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ముందుగా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడో ఏమోకానీ , గుర్తుతెలియని చోట ఏటీఎం నుంచి సుమారు రూ.23వేలపైగా నగదు డ్రాచేసి జేబులో పెట్టుకున్నాడు. తాను ఆత్మహత్యకు పాల్పడే సమీపంలో ఓ కరెంట్ స్టాండ్‌పై తనసెల్‌ఫోన్‌ను ఉంచాడు. గమనించిన రైల్‌గార్డ్ జీఆర్పీపోలీసులకు సమాచారం అందించడంతో , వారు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం వద్ద ఉన్న ఆధార్‌కార్డు ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు సహకారంతో మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వాసుపత్రి మార్చురికి తరలించారు. కుటుంబసభ్యులు బుధవారం సాయంత్రం ఖమ్మం చేరకుని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన తర్వాత హైదరాబాదుకు తరలించారు. ఈఘటనపై కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదుచేశారు.

నిద్రలో ఉన్న తల్లీకూతుళ్లకు పాము కాటు

» చిన్నారి మృతి.. చికిత్స పొందుతున్న తల్లి

» ఖమ్మం జిల్లా చిన్న పాకలగూడెంలో ఘటన

సత్తుపల్లిరూరల్, ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి): నిద్రలో ఉన్న తల్లీకూతుళ్లను పాముకాటు వేయడంతో వాలో చిన్నారి మృతిచెందగా.. తల్లి చికిత్స పొందుతున్న సంఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం చిన్నపాకలగూడెంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నపాకలగూడేనికి చెందిన గౌర గోపి, మౌనిక దంపతులు, వారి చిన్న కుమార్తె లోహిత(5) ఇంటిలోపల నేలపై నిద్రిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున 1గంట సమయంలో చిన్నారితో పాటు తల్లిని కట్ల పాము కాటు వేసింది. వారిద్దరిని సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చిన్నారి మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. మౌనికకు ప్రథమచికిత్స చేసి 108లో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ప్రస్తుతం ఆమె కోలుకుంటోంది. చిన్నారి మృతితో ఆ కుటుంబంలో విషాదం అలముకుంది.


లోహిత (ఫైల్)


చికిత్స పొందుతున్న తల్లి మౌనిక

గంజాయి తరలిస్తున్న ముఠా పట్టివేత ?

పినపాక, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతారామపురం బీటీపీఎస్ ప్రధాన రహదారి సమీపంలో ఏడూళ్లబయ్యారం పోలీసులు గంజాయి తరలిస్తున్న ఓ ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గురువారం సాయంత్రం జరిగిన ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు సుమారు 50 కిలోల గంజాయి తరలిస్తూ పట్టుబడినట్లు సమాచారం. అంతేగాక వారి వద్ద గంజాయి తరలించేందుకు వినియోగించిన రెండు కార్లు, ఓ బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

ఆగిఉన్న లారీని కొట్టిన ఆర్టీసీ బస్సు

» డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

» 10 మంది ప్రయాణికులకు స్వల్పగాయాలు

ఖమ్మం రూరల్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన సంఘటన ఖమ్మం రూరల్ మండలం, మద్దులపల్లి వద్ద గురువారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్‌తో పాటు మరో 10 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఖమ్మం బస్టాండు నుంచి సుమారు 22 మంది ప్రయాణికులతో సూర్యాపేటకు వెళ్తుతుంది. రూరల్ మండలం, మద్దులపల్లి వద్ద రహదారిపై ఆగి ఉన్న లారీని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సూర్యాపేటకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ యర్రంశెట్టి సందీప్ క్యాబిన్‌లో ఇరుక్కు పోయాడు. వెంటనే స్థానికులు అతడిని బయటకు తీశారు. అదేవిధంగా సూర్యాపేటకు చెందిన బస్సు కండక్టర్ శ్రీలతతో పాటు మరో 10 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బస్సు డ్రైవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మిగిలిన వారు చికిత్స అనంతరం వెళ్లిపోయారు. బస్సు డ్రైవర్ భార్య ప్రత్యూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వచ్చే నెల 5న చెన్నైలో అగ్నివీర్ నియామక ర్యాలీ

ఖమ్మం కలెక్టరేట్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : సెప్టెంబరు 5న తెలంగాణ మహిళా అభ్యర్థులకు అగ్నివీర్ నియామక ర్యాలీ చెన్నై తాంబరంలోని ఎయిర్ మెన్ సెలక్షన్ సెంటర్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అగ్నిపథ్ భారత వైమానిక దళంలో క్లరికల్/టెక్నికల్ క్యాడర్‌లలో కొత్త ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అభ్యర్థులు అవివాహితులై ఉండాలని, ఇంటర్ పాస్ లేదా మూడేళ్ల డిప్లొమా ఇంజనీరింగ్ కోర్స్ ఉండాలని, ఎత్తు 152 సెంమీ ఉండాలని, వయస్సు 17 1/2 నుంచి 21 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. సెప్టెంబరు 5న తెలంగాణ మహిళా అభ్యర్థులకు సెలక్షన్ సెంటర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ తాంబరం చెన్నైలో అగ్నివీర్ నియామక ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆసక్తిగల మహిళ అభ్యర్థులు వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.



నేడు నగరంలో 3కే రన్

ఖమ్మంస్పోర్ట్స్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో శుక్రవారం 3కే రన్‌ను నిర్వహించనున్నట్లు డీవైఎస్‌వో సునిల్‌రెడ్డి తెలిపారు. ఈ ర్యాలీ సర్దార్‌పటేల్ స్టేడియం వద్ద ఉదయం 7.30కు ప్రారంభమై రోటరీనగర్ మీదుగా సాగి తిరిగి ఎస్పీ స్టేడియం వద్ద ముగుస్తుందని తెలిపారు. మేజర్ ధ్యాన్‌చంద్ గురించి వివరణతో పాటు నేషనల్ స్పోర్ట్స్‌డే ప్రతిజ్ఞ, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడాపోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. రన్‌లో విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, క్రీడా సంఘాల ప్రతినిధులు భారీగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

భారీవర్షాల నేపథ్యంలో
ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

» పోలీసు కమిషనర్ సునీల్‌దత్



వరద ప్రవాహంపై కొణిజర్ల ఎస్ఐతో మాట్లాడుతున్న సీపీ

ఖమ్మంక్రైం ఆగస్టు28(ఆంధ్రజ్యోతి):జిల్లాలో భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసు కమిషనర్ సునీల్‌దత్ ప్రజలకు సూచించారు. రెండురోజులుగా కురుస్తున్న వర్షాలతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ప్రజలను వాగులు దాటనీయవద్దన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీసు కంట్రోల్ సెల్‌నెంబరు 8712659111 లో సంప్రదించాలని సూచించారు. గురువారం లాలాపురం-తీగలబంజర వద్ద పొంగి ప్రవహిస్తున్న పగిడేరు వాగు ప్రవాహాన్ని సీపీ తిలకించారు. అనంతరం ప్రజలు ఎవరిని రోడ్డు దాటకుండా చర్యలు తీసుకోవాలని కొణిజర్ల ఎస్ఐకు సూచించారు.



కాల్వలు పరిశీలిస్తున్న కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మంరూరల్:రెండురోజులుగా కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో ఏదులాపురం మునిసిపాలిటిలోని పలు కాలనీలలోకి వరదనీరు పెద్ద ఎత్తున చేరింది. ఏదులాపురం చెరువు పొంగి పొర్లుతుండటంతో చెరువకు దిగువన ఉన్న శ్రీరామ్‌నగర్, అయోధ్యనగర్, జలగంనగర్, సాయిప్రభాత్‌నగర్ తదితర కాలనీల్లోకి భారీగా వరద చేరింది. ఇళ్ల చుట్టూ వరద నీరు చుట్టముట్టడంతో స్థానికులు ఆందోళన చెందారు. విషయం తెలుసుకున్న మునిసిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి సిబ్బందితో కలిసి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. వెంటనే జేసీబీలతో కాలువలను తవ్వి నీటిని బయటకు పంపే ప్రయత్నం చేశారు.



శ్రీరామ్‌నగర్ కాలనీలో వరద నీటిని తొలగిస్తున్న కమిషనర్

చింతగుర్తి కొర్రలబోడు తండా రహదారి బంద్

రఘునాథపాలెం: రెండురోజులుగా రఘునాథపాలెం మండలంలో కురిసిన వర్షాలకు వాగులు, చెరువులకు భారీగా నీరు చేరాయి. గురువారం చింతగుర్తి కొర్రలబోడుతండా మధ్యలోనే ప్రధాన రహదారిపైకి వరద నీరు రావటంతో ఆరు గ్రామ పంచాయతీలకు రాకపోకలు నిలిచి పోయాయి.

వరద ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మం కార్పొరేషన్: ఖమ్మం నగరంలో ముంపు ప్రాంతాలతో పాటుగా డ్రెయినేజీ సమస్యలకు శాశ్విత పరిష్కారం చేస్తున్నామని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య పేర్కొన్నారు. గురువారం ఖమ్మం ముంపు ప్రభావిత ప్రాంతాలు పరిశీలించారు. ఖమ్మం బైపాస్ రోడ్డు, రైల్వే వంతేన, దంసలాపురంలో డ్రెయినేజీలను పరిశీలించారు. రహదారులపైకి వరద రావటంపై ఇంజనీరింగ్ ఈఈ కృష్ణలాల్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కు తక్షణం ఆదేశాలిచ్చారు. ఖాళీస్థలాల్లో భారీగా నీరు చేరటంతో వాటిని, డ్రెయినేజీల్లోని వ్యర్థాలను జేసీబీలతో తొలగించారు. కార్పొరేటర్ రాపర్తి శరత్‌కుమార్ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కేఎంసీ అధికారులతో కలిసి బైపాస్ రోడ్డులో వరద నీరు వెళ్లేందుకు సహాయం అందించారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, డీఈ ధరణ్ పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం:మండలంలోని రెండు రోజులుగా కురుస్తున్న భారీవర్షంతో చెరువులు అలుగు పోస్తున్నాయి. ఆకేరు, పాలేరు నదులపై చెక్‌డ్యాంలుపొంగి ప్రవహిస్తున్నాయి



చింతగుర్తి కొర్రలబోడుతండా రహదారిపై వచ్చిన వరద

జైజై గణేశా

ఘనంగా వినాయక చవితి వేడుకలు



హరివిల్లు అపార్ట్‌మెంట్‌లో..



మామిళ్లగూడెంలో..



పెద్దతండాలో..





లారీయూనియన్ ఆఫీస్ రోడ్డులో గణనాథుడు,మామిళ్లగూడెంలో హోమం..

ఖమ్మంఖానాపురంహవేలి, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా బుధవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ రకాల బొజ్జగణపయ్యల ప్రతిమలు శోభాయామానంగా కొలువుదీరాయి. తొమ్మిదిరోజుల పాటు గణేషుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి సెప్టెంబరు 6ననిమజ్జనం చేయనున్నారు. బుధవారం ఉదయం భారీ వర్షం వచ్చినప్పటికీ భక్తులు పూజలు నిర్వహించారు. జిల్లాలో సుమారు 5వేలు వరకు వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. బ్రాహ్మణబజార్ శివాలయం రోడ్డులో 36 అడుగుల మట్టి గణపతిని ప్రతిష్ఠించారు. క్వింటా విత్తన బంతులు, గవ్వల పొడి, మొక్కజొన్న పొడి, రంపపు పొట్టు, చెరువు మట్టి వివిధ రకాల ఆకులతో విశ్వరూప త్రిశూంద పేరుతో గణపతిని ప్రతిష్ఠించారు. రేవతిసెంటర్‌లో సిద్ది వినాయక ఆర్‌సీ యువం కింగ్స్ ఆధ్వర్యంలో భారీసెట్టింగ్‌లలో 30అడుగుల గణపతిని ప్రతిష్ఠించారు. ఖమ్మం ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో మట్టి గణనాథుడిని ఏర్పాటు చేశారు. మొదటిరోజు బ్రాంచ్ మేనేజర్ తాళ్లూరి పుల్లారావు, నాగలక్ష్మీ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బ్యూరోఇన్‌చార్జ్ నలజాల వెంకటరావు, ఎడిషన్ ఇన్‌చార్జ్ కొల్లు రాజేష్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా స్టాఫర్ తాళ్లూరి రమేష్, యాడ్ మేనేజర్ మానప్రగడ రమేష్, సర్క్యులేషన్ మేనేజర్ మొగలపు వెంకట సూర్యనారాయణ, ప్రొడక్షన్ ఇన్‌చార్జ్ కర్నాటి సురేష్, గోగినేని శిరీష, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మామిళ్లగూడెంలో..



ఎన్నెస్పీ రోడ్డు



గాంధీచౌక్‌లో..



ఖమ్మం రైల్వేకాలనీలో..





'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో పూజలు చేస్తున్న బ్రాంచ్ మేనేజర్ తాళ్లూరి పుల్లారావు, భద్రాద్రి జిల్లా స్టాఫర్ టి.రమేష్ దంపతులు



రేవతి సెంటర్‌లో..

ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేయాలి

కలెక్టర్‌ను కలిసిన మున్నూరుకాపు సంఘం నాయకులు

ఖమ్మం కలెక్టరేట్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని 9వ డివిజన్ లో ఉన్న మున్నూరుకాపు సంఘం కమ్యూనిటీహాల్ అభివృద్ధికి కేటాయించిన ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.50 లక్షల మంజూరు ఉత్తర్వులను విడుదల చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కోరారు. గురువారం మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ వినతి పత్రం అందజేశారు. గతసెప్టెంబరులో కమ్యూనిటీహాల్ అభివృద్ధికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఎంపీ ల్యాడ్స్ కింద రూ.50 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సంఘం సీనియర్ నాయకులు పసుపులేటి దేవేందర్, శీలంశెట్టి వీరభద్రం,చామకురి వెంకన్న ఉన్నారు.

సర్క్యులర్ కాదు..డబ్బులు జమచేయాలి

ఖమ్మంకలెక్టరేట్,ఆగస్టు28(ఆంధ్రజ్యోతి):రేషన్ డీలర్లకు కమీషన్ చెల్లించేందుకు సర్క్యులర్ విడుదల చేయడం కాదని తక్షణమే డబ్బులు అందించాలని రేషన్‌డీలర్ల సంఘం నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఐదు నెలలుగా డీలర్లకు కమీషన్ విడుదల కాకపోవడంతో ఇటీవల నిరసన వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో అదేరోజు సాయంత్రం ప్రభుత్వం రూ 47.19కోట్లు విడుదల చేస్తూ సర్క్యులర్ జారీ చేసిందని డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. అయితే సర్క్యులర్ కాకుండా తక్షణమే వాటిని డబ్బుల రూపేణా డీలర్లకు చెల్లించాలని వారు కోరారు. డబ్బులు జమ కాకపోతే దశల వారీగా ఆందోళన చేపడతామని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బానోతు వెంకన్న, షేక్ జానీమియా, దొండా దుర్గయ్య హెచ్చరిచారు.

అంగన్‌వాడీ టీచర్‌కు తీవ్రగాయాలు

కామేపల్లి, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): బైక్ ఢీ కొన్న ఘటనలో ఓ అంగన్‌వాడీ టీచర్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన కామేపల్లి మండలం తాళ్లగూడెంలో చోటు చేసుకుంది. తాళ్లగూడెంలో అంగన్‌వాడీ టీచర్‌గా పని చేస్తున్న ప్రమీల ఖమ్మం నుంచి కామేపల్లి క్రాస్‌రోడ్ వరకు ఆర్టీసీలో తన కూతురుతో వచ్చింది. అక్కడినుంచి తాళ్లగూడెం వరకు రోడ్డు పక్కన నుడుచుకుంటూ వస్తుండగా ముచ్చర్లకు చెందిన ఓ వ్యక్తి బైక్‌తో ఢీకొట్టగా తీవ్రగాయాలు అయ్యాయి. వైద్య నిమిత్తం ఖమ్మం తరలించారు..

ఇంటింటికి సంక్షేమ పథకాలు

ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల



చెక్కులు పంపిణీ చేస్తున్న హనుమంతరావు

రఘునాథపాలెం,ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి):రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు పేర్కొన్నారు. గురువారం వీ వెంకటాయపాలెంలో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ కన్వీనర్ వాంకుడోత్ దీప్లానాయక్, గ్రామశాఖ అధ్యక్షులు బానోత్ కిషోర్, మూడ్ శంకర్, వెంకన్న, బోగలాని రామలింగం పాల్గొన్నారు.

వాన.. వరద

(5వ పేజీ తరువాయి)

మండలంలో వరద కారణంగా లచ్చగూడెంలో శివాలయంలోకి నీరు చేరింది. ఇదే మండలంలోని ధంసలాపురం వద్ద రామకృష్ణాపురం వాగు పొంగడంతో బోనకల్‌వైపు రాకపోకలు నిలిచిపోయాయి. బోనకల్ మండలంలో వరదకారణంగా జానకీపురం, చిన్నబీరవల్లి గ్రామల్లో పొలాలు నీట మునిగాయి. రాయనపేట -కలకోటమధ్య వాగు పొంగడంతో రాకపోకలుకు అంతరాయం ఏర్పడింది.

నగరంలో పలు ప్రాంతాలు జలమయం

ఖమ్మం నగరంలో కలెక్టరేట్‌కు వెళ్లేదారిలో ఆర్అండ్‌బీ రహదారి పక్కన వర్షం నీరు వెళ్లే దారిలోకి వెళ్లలేక నిలిచింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జిల్లాలో మున్నేరు, ఆకేరుకు వరద చేరుతోంది. మున్నేరు మొదటి ప్రమాద హెచ్చరిక 16అడుగులుకాగా ప్రస్తుతం 9.20 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. పాలేరు రిజర్వాయర్ 23 అడుగులకు గాను 20.90అడుగులు. వైరా 18అడుగులకు 19అడుగులు, లంకసాగర్ 16అడుగులకు 17.08 అడుగులు ఉంది. మొత్తం 1,061 చెరువులకు గాను 290చెరువులు అలుగులు పారుతుండగా 374 చెరువులు పూర్తిగా నిండాయి. 19 చెరువుల్లో 25శాతం మాత్రమే ఉంది. జిల్లాలో వర్షాల కారణంతో పలుచోట్ల లోతట్టు ప్రాంతాల్లో పత్తి, వరి పొలాలు నీటి మునిగాయి. జిల్లాలో వరద, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. వాగులు ప్రవాహం ఉన్నచోట రాకపోకలు నిలపాలని, పోలీసులు గస్తీ చర్యలు ముమ్మరం చేయాలన్నారు. కలెక్టర్ అనుదీప్ జిల్లాలో వరద పరిస్థితిపై సమీక్షించారు. ధంసలాపరం వద్ద ఆర్అండ్‌బీ రహధారి పై ప్రవహిస్తున్న వరదనీటిని పరిశీలించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఖమ్మం పోలీసు కమిషనర్ సునిల్‌దత్ జిల్లాలో ఉధృతగా ప్రవహిస్తున్న వాగులు పరిశీలించారు. కొణిజర్ల మండలంలో ప్రవహిస్తున్న పగిడేరు వాగును పరిశీలించారు. వరద నీరు ప్రవహిస్తున్న చోట ఎవరు ప్రయాణించవద్దని, పోలీసులు బందోబస్తు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.

నిబంధనల ప్రకారమే దత్తత తీసుకోవాలి

ఖమ్మంఖానాపురంహవేలి, ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి): పిల్లలు లేని తల్లిదండ్రులు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పిల్లలను దత్తత తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేరా నిబంధనలు ప్రకారం దత్తత తీసుకోవాలని తెలిపారు. బంధువులు పిల్లలుకాని, అన్నదమ్ముల పిల్లలుకాని ఇతర పిల్లలను నిబంధనల ప్రకారం దత్తత తీసుకోని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టవిరుద్ధంగా పిల్లలు పెంచుకోవడం, దత్తత ఇచ్చినా, తీసుకున్న నేరమని, చట్టప్రకారం దత్తత తీసకోవాలన్నారు. మరిన్ని వివరాలకు నగరంలోని బాల రక్షా భవన్ పాత డీఆర్‌డీఏ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలి

» అదనపు కలెక్టర్ శ్రీజ
» విద్యాశాఖపై అధికారులతో సమీక్ష



సమీక్షిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

ఖమ్మంకలెక్టరేట్, ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి): అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌పి.శ్రీజ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్లో గురువారం విద్యా శాఖపై అధికారులతో ఆమె సమీక్షించారు. విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ, అపార్ రిజిస్ట్రేషన్, ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తదితర అంశాలపై ఆమె మండలాల వారీగా సమీక్షించి పలుసూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫారంరాని విద్యార్థుల వివరాలు అందించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో దుస్తులు రెండు జతలు పంపిణీ చేసినప్పటికి ఆన్‌లైన్ నమోదులో సాంకేతిక సమస్యలు వస్తున్నాయని, వీటిని గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. రాబోయే సమీక్ష నాటికి ఎంఐఎస్ కో-ఆర్డినేటర్, సీఆర్పీ.లు, మండల విద్యాశాఖ అధికారి సమన్వయం చేసుకుంటూ సాంకేతిక అంశాలు పరిష్కరించి పాఠ్యపుస్తకాలు,యూనిఫారం పంపిణీ వివరాలు ఆన్‌లైన్ లో నమోదు చేయాలన్నారు. మండల విద్యాశాఖ అధికారులు పూర్తి బాధ్యత తీసుకొని వివరాలు అప్‌డేట్ చేయాలన్నారు. జిల్లాలో ఉపాధ్యాయులు, విద్యార్థుల పెండింగ్ ఎఫ్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలలకు విద్యార్థులు గైర్హాజరైతే రెగ్యులర్ ఫాలో అప్ ఉండాలన్నారు. పదోన్నతులు లభించిన ఉపాధ్యాయులు, సిబ్బంది రిలీవ్, నూతన వర్క్ ప్లేస్ జాయినింగ్ పూర్తి చేయాలన్నారు. జిల్లాలో అవసరానికి మించి టీచర్లు ఉన్న పాఠశాల జాబితా, ఈ సమావేశంలో డీఆర్డీఓ సన్యాసయ్య, విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ, మండల విద్యాశాఖ అధికారులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, ఏపీఎంలు, సీఆర్పీలు, ఏఎస్ఓలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

నేలకొండపల్లి, ఆగస్టు28(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రాయగూడెం గ్రామంలో బీఆర్ఎస్‌కు బీటలు వారాయి. ఆ పార్టీ నుంచి గురువారం గ్రామానికి చెందిన దాదాపు 50 కటుంబాలు మంత్రి క్యాంపు కార్యాలయంలో కొడాలి గోవిందరావు, నంబూరి రామారావు సమక్షంలో బీఆర్ఎస్‌నుంచి కాంగ్రెస్‌లో చేరారు. క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరి దయాకర్‌రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని కొడాలి గోవిందరావు అన్నారు. వెన్నబోయిన నాగార్జున, తీగ రామయ్య, డేగల బ్రహ్మయ్య, వెన్నబోయిన వెంకటరావు, మాతంగి ప్రవీణ్, గొడుగు శేఖర్, దొడ్డ సురేష్ కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో కొడాలి గోవిందరావు, నంబూరి రామారావు, కొర్లకుంట నాగేశ్వరరావు, వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరుతున్న రాయగూడెం గ్రామస్తులు

ఐటీహబ్‌లోఉచిత శిక్షణ

ఖమ్మంఖానాపురంహవేలి,ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఇల్లెందు క్రాస్ రోడ్ ఐటీహబ్‌లో నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు ఐటీ హబ్ ప్రాంతీయ కేంద్రం మేనేజర్ అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, ఇంజనీరింగ్ ఇతర కోర్సులు పూర్తి చేసిన అర్హులైన అభ్యర్థులు సెప్టెంబరు 6లోగా ఐటీ హబ్‌లో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9502505880 నెంబరును సంప్రదించాలని తెలిపారు.

లాప్‌ట్యాప్ అందజేత

ఖమ్మంకలెక్టరేట్, ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి): సామాజిక సేవలో భాగంగా చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థినికి గురువారం కలెక్టర్ అనుదీప్ చేతలు మీదుగా లాప్‌టాప్‌ను అందచేశారు. బీటెక్ రెండో ఏడాది చదువుతున్న ఉప్పు వాసంతికి కలెక్టర్ అనుదీప్ లాప్‌టాప్‌ను అందించారు. ఈకార్యక్రమంలో చేతన ఫౌండేషన్ ప్రతినిధులు దొడ్డా సీతారామయ్య, ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి పెద్దపీట: ఎమ్మెల్యే కోరం

కామేపల్లి, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం పాతలింగాలలో కేజీబీవీ పాఠశాలలో రూ.59లక్షలతో రిపేర్, రినోవేషన్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం మాజీమంత్రి వెంకటరెడ్డి నివాసంలో పండితాపురం గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్లలబ్ధిదారుకలు పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం కామేపల్లి రైతు వేదికలో మండలస్థాయి అధికారులలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్ఎండ్‌బీ రహదారుల మరమ్మతులు చేపట్టాలని, తాళ్లగూడెం-పింజరమడుగు రోడ్డుకు మరమత్తులు చేట్టాలని ఏఈ ప్రవీన్‌కు ఆదేశించారు. పలు శాఖలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమీషన్ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు, పీఏసీఎస్ చైర్మన్లు ధనియాకుల హన్మంతరావు,పీ.వీరభద్రం, బావ్ సింగ్,రాంబాబు, తహశీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, నల్లమోతు లక్ష్మయ్య, డీఎస్, మాలోత్ సరిరాం,మద్దిన్ని రమేష్,చల్లా మల్లయ్య, దొడ్ల వేణు, స్వాతి పాల్గొన్నారు.

లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ

నేలకొండపల్లి,ఆగస్టు28(ఆంధ్రజ్యోతి):మండల పరిధిలోని మండ్రాజుపల్లిలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను గురువారం తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. 18 మందికి ఇళ్ల సంబంధజంచిన పత్రాలను అందించారు. ఈసందర్భంగా జిల్లానాయకుడు నెల్లూరి భద్రయ్య మాట్లాడుతూ 8సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లరె కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18నెలల్లోనే పూర్తి చేసి పంపిణీ చేసామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులను చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నెల్లూరి అప్పారావు, కొమరగిరి హనుమంతరావు,బొడ్డు బొందయ్య, వజ్జా శ్రీను, నెల్లూరి భాస్కరరావు, బచ్చలకూరి నాగరాజు,షేక్.హుస్సేన్‌బీ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన న్యాయాధికారి



అఖిల

ఖమ్మంలీగల్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): మద్యపాన ఆబ్కారి ప్రత్యేక న్యాయస్థాన న్యాయాధికారిగా జి.అఖిలగౌడ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు ఇదే తొలి పోస్టింగ్. అనంతరం జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.రాజగోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. న్యాయాధికారిని న్యాయవాదసంఘ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు, కార్యదర్శి గడ్డల దిలీప్‌కుమార్, ఉపాధ్యక్షురాలు మోత్కూరి విజయశాంతి, కార్యవర్గ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని వేడుకోలు

బోనకల్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మట్టి గోడలు, గడ్డి కప్పుతో ఉన్న ఆ ఇల్లు ఎప్పుడు పడిపోతుందో తెలియదు. దీనికి తోడు గడచిన రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గోడల చుట్టు వరద నీళ్లు చేరుతుండడంతో ఆ ఇంట్లో ఉంటున్న వారంతా భయందోళనకు గురువతున్నారు. ఇది ఎక్కడో మారుమూల ప్రాంతం కాదు, మండల కేంద్రమైన బోనకల్ ఎస్సీ కాలనీలోని అంతోటి మాణిక్యమ్మకు చెందిన పూరిల్లు. తమకు ఇళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికే ఇంటి గోడ వానలకు పడిపోతుందని, రాత్రిళ్లు తాము పెద్ద కుమారుడి ఇంట్లో గడుపుతున్నామని వాపోయారు. వానల వలన తమ ఇళ్లు పూర్తిగా నేలమట్టం అవుతుందన్న భయం వెంటాడుతున్నందున తమకు ఇందిరమ్మ ఇళ్లు వెంటనే మంజూరు చేయాలని వేడుకుంటున్నారు.

తప్పుల తడకగా ఓటర్ల ముసాయిదా

తల్లాడ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): తల్లాడ మండలంలో గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు 2025 ఓటర్ల ముసాయిదా జాబితాలు తప్పుల తడకగా ఉన్నాయి. గురువారం గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాలను విడుదల చేసి ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రజల పరిశీలన కోసం ప్రదర్శించారు. మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలో ఒక కుటుంబానికి చెందిన ఓటర్ల పేర్లు వేర్వేరు వార్డుల్లో ఉండడం, ఒక్కో వ్యక్తికి రెండేసి వార్డుల్లో ఓటు హక్కు ఉండడం, అసలు గ్రామంలో లేని వ్యక్తుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయి. ఓటర్ల జాబితాల్లో ఏర్పడిన తప్పులను సమగ్రంగా సవరించి ఓటర్ల జాబితాలను రూపొందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

హైవేపై స్పీడ్ గన్ ఏర్పాటు

ముదిగొండ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ముదిగొండ వద్ద కొరివి-కోదాడ జాతీయ రహదారిపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు గురువారం స్పీడ్ గన్ ఏర్పాటు చేసినట్లు సీఐ మురళీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అతివేగం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. స్పీడ్ గన్ ఏర్పాటు చేయడం వల్ల వేగంగా వెళ్లే ప్రతి వాహనాన్ని గుర్తించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ గుమ్మడి హరిత, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ధర్నా

తల్లాడ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): అపరిష్కృతింగా ఉన్న స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. కుర్నవల్లి గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన అంసపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పూర్తిచేసి అర్హులైన పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, బీసీ కాలనీలలో విద్యుత్, రోడ్డు, డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. సీపీఎం నాయకులు కట్టా దరగయ్య, అయిలూరి రామిరెడ్డి, చలపతిరెడ్డి,వెంకటశేషిరెడ్డి, పోతురాజు వెంకటయ్య, పామర్తి సత్యం, వెంకటేశ్వర్లు, సావిత్రి, అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమానికి బాసటగా నిలిచిన జడల

కారేపల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జరిగిన మలిదశ ఉద్యమంలో ఖమ్మంజిల్లా ప్రాతంలో ఉద్యమానికి బాసటగ నిలిచిన జడల వెంకటేశ్వర్లు పాత్ర ఎంతో విలువైనదని మండల మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఉన్నం వీరేందర్ అన్నారు. గురువారం స్థానిక జిన్నింగ్ మిల్లులో జరిగిన మలిదశ ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్ల సంస్మర సభకు బీఆర్ఎస్ నాయకుడు డంకెన రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడారు. ఆయన చూపిన స్ఫూర్తితో కారేపల్లి మండలంలో అతని భార్య వసంతతోపాటు అనేక మంది పాల్గొన్నారు. జడల ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు.

మనోజ్‌కుమార్‌కు ఎమ్మెల్యే నివాళి



మనోజ్‌కుమార్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

కొణిజర్ల, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చిన్నగోపతి గ్రామానికి చెందిన పగడాల నగేష్ కుమారుడు మనోజ్‌కుమార్ ఇటీవల మృతి చెందాడు. గురువారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, డీసీసీబీ మాజీ చైర్మన్ కురాకుల నాగభూషణం, మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ సతీమణి మంజుల నగేష్ కుటుంబాన్ని పరామర్శించి, మనోజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో గొర్రెల కాపరులసంఘం ఉమ్మడిజిల్లా మాజీ అధ్యక్షులు మేకల మల్లిబాబుయాదవ్, మాజీ ఎంపీపీలు గోసు మధు, ఎర్రాబాబు, గూడె భద్రయ్య, చిత్తారు సింహాద్రి, మాజీ జడ్పీటీసీలు పోట్ల కవిత, దొండపాటి రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్డే నారాయణరావు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

వినాయక చవితి సందర్భంగా బుధవారం వాడవాడలా గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహాలను ప్రతిష్ఠించారు. వీధుల్లో విద్యుత్ దీపాలతో అలంకరించిన గణేష్ మండపాలను ముస్తాబు చేసి సంప్రదాయబద్ధంగా బొజ్జ గణపయ్యకు పూజలు చేశారు. సత్తుపల్లిలోని కోదండ రామాలయంలో ఏర్పాటు చేసిని వాసవీ గణపతికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, మట్టా దయానంద్ విజయకుమార్‌లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ముదిగొండలో పూజలు చేస్తున్న యువకులు



విప్పలమడకలో అన్నదానం చేస్తున్న ఎస్ఐ రామారావు



పెనుబల్లి కోదండ రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



జ్ఞాపిక అందుకుంటున్న ఎమ్మెల్యే రాగమయి దంపతులు



బురదరాఘవాపురంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు



దెందుకూరులో ఏర్పాటుచేసిన భారీ వినాయక విగ్రహం

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



వేంసూరులో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే

వేంసూరు, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): వేంసూరు మండలంలోని 45మంది లబ్ధిదారులు కల్యాణ లక్ష్మీ, 35మంది బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పంపిణీ చేశారు. గురువారం స్థానిక రైతువేదికలో లబ్ధిదారులు, బాధితులకు చెక్కులు అందజేశారు. అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడిన దొంగల అరెస్ట్

చింతకాని, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): జల్సాలకు అలవాటుపడి చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను చింతకాని పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. జగన్నాథపురం గ్రామం వద్ద వాహనాల తనఖీ చేపడుతున్న పోలీసులకు ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా తారసపడ్డారు. పట్టుకుని విచారించగా నాగులవంచ గ్రామానికి చెందిన మేడా వినోద్, కాపరబోయిన నాగరాజు, ఆవుల సురేష్‌గా గుర్తించారు. ముగ్గురు కలసి నాగులవంచ గ్రామానికి చెందిన మద్దినేని శ్రీనివాసరావు, మేడా రాములు ఇంట్లో ఆభరణాలను దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. దొంగిలించిన కొంత సొమ్మును రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. ముగ్గురిని అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్ఐ నాగుల్‌మీరా తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

వేంసూరు, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): వేంసూరు మండలం కుంచపర్తి గ్రామంలో పేకాట స్థావరంపై బుధవారం పోలీసులు దాడి చేశారు. గ్రామంలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 4వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. మరో ఎనిమిదిమంది వ్యక్తులు పరారయ్యారని పోలీసులు తెలిపారు.

దాడికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

చింతకాని, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన శీలం సుదర్శన్‌రెడ్డిపై భూమి వివాదానికి సంబంధించి చింతకాని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో అదే గ్రామానికి చెందిన కోటేశ్వరరావు ఇటీవల దాడి చేసి గాయపర్చాడు. దాడిలో సుదర్శన్ చేయి విరిగింది. ఘటనకు సంబంధించి నాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో కోటేశ్వరరావును అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్ఐ నాగుల్‌మీరా తెలిపారు.

భూ వివాదాన్ని పార్టీలకు ఆపాదించడం తగదు

చింతకాని, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): చొప్పకట్లపాలెం భూ వివాదంలో సీపీఎం నాయకులు నున్నా నాగేశ్వరరావు నిజాలు తెలుసుకుని మాట్లాడాలని, భూ వివాదాన్ని పార్టీలకు ఆపాదించడం తగదన్నారు. గురువారం చింతకాని మండల కేంద్రంలో బోనకల్లు మండలం చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన రైతులు నంజాల నాగేశ్వరారవు, ఝన్సీలు విలేకరుల సమావేశం నిర్వహించారు. నాగులవంచ రెవెన్యూ పరిధిలో తమ పేరిట ఉన్న భూమిని బోనకల్ సీపీఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ తమ నిరక్ష్యరాసత్యను ఆసరగా చేసుకుని పొలం విక్రయించినట్లు అగ్రిమెంటు రాయించాడన్నారు. ఈ భూవివాదంపై తాము హైకోర్టును సంప్రదించి స్టేను తెచ్చుకోవడం జరిగిందన్నారు. పార్టీ పలుకుబడితో తమను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడన్నారు. అన్యాయంగా తమ పొలాలను దక్కించుకోవాలని చూస్తున్న సురేష్ ఆగడాలను అరికట్టాలని కోరారు.

అనారోగ్యంతో కార్మికురాలి మృతి

కల్లూరు, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) మండలంలోని చంద్రుపట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలుగా పనిచేస్తున్న పరిగడపు చిట్టెమ్మ(62) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. గడచిన 20 సంత్సరాలుగా చంద్రుపట్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తయారు చేస్తూ వారి తల్లిదండ్రులతో మంచి గుర్తింపు పొందినది. ఇలా పాఠశాలలో విద్యార్థులకు భోజనం వడ్డిస్తూ సేవలిందించింది.

వాగులపై హైలెవల్ బ్రిడ్జీలు నిర్మించాలి

కొణిజర్ల, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): పల్లిపాడు నుంచి ఏన్కూరు వెళ్లే రహదారి మధ్య పగిడేరు వాగు, నిమ్మవాగులపై హై లెవల్ వంతెనలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ గురువారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో లాలాపురం సమీపంలో పగిడేరు వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు తాళ్ళపల్లి కృష్ణ మాట్లాడతూ.. లాలాపురం-తీగలబంజర మధ్య, అంజనాపురం-జన్నారం మధ్య, తనికెళ్ళ-తుమ్మలపల్లి మధ్య, కొణిజర్ల-మల్లుపల్లి గ్రామాల మధ్య వాగులపై హైలెవల్ వంతెనలు నిర్మాంచాలని డిమాండ్ చేశాడు. ఈ రహదారుల గుండా నిత్యం ప్రజలు ప్రయాణిస్తారని, వాగులు వర్షాలు వస్తే ప్రమాదకరంగా ఉన్నాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఎందుకు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తక్షణమే వంతెనలు నిర్మంచి ప్రజల కష్టాలు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతి రావు, బోయినపల్లి శ్రీనివాసరావు, చెరుకుమళ్ల కుటుంబరావు, మోతుకూరు వెంకటేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, సంక్రాంతి పురుషోత్తం, ఇమ్మడి గోపాలరావు, అనుమోలు రామారావు, షేక్ అఫ్జల్, మిద్దె రామారావు, కట్టా రాంబాబు, అజయ్‌కుమార్, షైబెల్లి, తదితరులు పాల్గొన్నారు. ఆందోళన అనంతరం నాయకులంతా కలిసి మండల తహసీల్దార్, ఎంపీడీవోలకు వినతిపత్రాలు అందించారు.

సైడ్ కాల్వల ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తాం

కారేపల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కారేపల్లి క్రాస్‌రోడ్డులో సరైన సైడ్ డ్రెయినేజ్‌లు లేకపోవడంతో వర్షాకాలంలో రోడ్లపై వరద నీరు చేరుతోందని, సైడ్ డ్రెయినేజ్‌లు ఏర్పాటు చేసి ఆదుకోవాలని క్రాస్‌రోడ్డు గ్రామస్థులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధును గురువారం కోరారు. కారేపల్లికి వచ్చిన ఎంపీ, ఎమ్మెల్సీలను బీఆర్ఎస్ జిల్లా నాయకులు ముత్యాల సత్యానారాయణ గ్రామస్థులతో కలిసి సైడ్ డ్రెయినేజ్ లేని ప్రాంతాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు గ్రామస్థులతో మాట్లాడుతూ.. అధికారులతో వ్యయం అంచనవేసి వాటికి సరిపడ నిధులు మంజూరు చేస్తామన్నారు. గతంలో ఎమ్మెల్సీ మధు తన నిధుల నుంచి కారేపల్లి క్రాస్‌రోడ్డులో అనేక సీసీ రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సైడ్ డ్రైనేజ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జడల కుటుంబాన్ని పరామర్శించారు. వైరా నియోజకవర్గం ఇంచార్జీ లాకవత్ గిరిబాబు పాల్గొన్నారు.

వాన.. వరద

(5వ పేజీ తరువాయి)

మండలంలో వరద కారణంగా లచ్చగూడెంలో శివాలయంలోకి నీరు చేరింది. ఇదే మండలంలోని ధంసలాపురం వద్ద రామకృష్ణాపురం వాగు పొంగడంతో బోనకల్‌వైపు రాకపోకలు నిలిచిపోయాయి. బోనకల్ మండలంలో వరదకారణంగా జానకీపురం, చిన్నబీరవల్లి గ్రామల్లో పొలాలు నీట మునిగాయి. రాయనపేట -కలకోట మధ్య వాగు పొంగడంతో రాకపోకలుకు అంతరాయం ఏర్పడింది.

నగరంలో పలు ప్రాంతాలు జలమయం

ఖమ్మం నగరంలో కలెక్టరేట్‌కు వెళ్లే దారిలో ఆర్అండ్‌బీ రహదారి పక్కన వర్షంనీరు వెళ్లే దారిలోకి వెళ్లలేక నిలిచింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జిల్లాలో మున్నేరు, ఆకేరుకు వరద చేరుతోంది. మున్నేరు మొదటి ప్రమాద హెచ్చరిక 16అడుగులుకాగా ప్రస్తుతం 9.20 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. పాలేరు రిజర్వాయర్ 23 అడుగులకు గాను 20.90అడుగులు. వైరా 18అడుగులకు 19అడుగులు, లంకసాగర్ 16అడుగులకు 17.08 అడుగులు ఉంది. మొత్తం 1,061 చెరువులకు గాను 290చెరువులు అలుగులు పారుతుండగా 374 చెరువులు పూర్తిగా నిండాయి. 19 చెరువుల్లో 25శాతం మాత్రమే ఉంది. జిల్లాలో వర్షాల కారణంతో పలుచోట్ల లోతట్టు ప్రాంతాల్లో పత్తి, వరి పొలాలు నీటి మునిగాయి. జిల్లాలో వరద, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అదికారులను ఆదేశించారు. వాగులు ప్రవాహం ఉన్నచోట రాకపోకలు నిలపాలని, పోలీసులు గస్తీ చర్యలు ముమ్మరం చేయాలన్నారు. కలెక్టర్ అనుదీప్ జిల్లాలో వరద పరిస్థితిపై సమీక్షించారు. ధంసలాపరం వద్ద ఆర్అండ్‌బీ రహధారి పై ప్రవహిస్తున్న వరదనీటిని పరిశీలించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఖమ్మం పోలీసు కమిషనర్ సునిల్‌దత్ జిల్లాలో ఉధృతగా ప్రవహిస్తున్న వాగులు పరిశీలించారు. కొణిజర్ల మండలంలో ప్రవహిస్తున్న పగిడేరు వాగును పరిశీలించారు. వరద నీరు ప్రవహిస్తున్న చోట ఎవరు ప్రయాణించవద్దని, పోలీసులు బందోబస్తు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.

ఆకేరులో మహబూబాబాద్ యువకుడి మృతి

తిరుమలాయపాలెంలో మండలంలో ఆకేరు వాగులో పడి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామానికి చెందిన సీహెచ్. మునీష్(25) మృతిచెందాడు. ఆయన వీరారం నుంచి మంగళవారం సాయంత్రం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రాకాసితండా వైపు ఆటోలో వెళుతుండగా ఆటో చెడిపోయింది. నడిచి రాకాసితండావైపు వెళుతూ వాగుదాటే ప్రయత్నం చేయగా గల్లంతయ్యాడు. అతడి మృత దేహం గురువారం లభ్యం కావడంతో విషయం వెలుగులోకి వచ్చింది.

భారీ వర్షాలు.. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు

- నీట మునిగిన పంట పొలాలు
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- అత్యధిక వర్షపాతం సత్తుపల్లిలోనే

సత్తుపల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): భారీవర్షంతో సత్తుపల్లి అతలాకుతలమైంది. గురువారం తెల్లవారుజామునుంచే మొదలైన వర్షం మధ్యాహ్నం వరకు కొనసాగింది. కొత్తూరులోని రేకుల కాలనీలో 15ఇళ్లలోని వరదనీరు చేరడంతో దగ్గరలోని చర్చిలోకు పునరావాసులను చేర్చారు.

మధిర రూరల్: మధిర మండలంలో బుధ, గురువారాల్లో కురిసిన భారీ వర్షాలకు చెరువులు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి.

ఎర్రుపాలెం: మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు వాగులు, చెరువులు, పొంగిపొర్లుతున్నాయి. మండలంలో గురువారం సాయంత్రానికి 2.23 సెంమీ వర్షపాతం నమోదయింది. రెవెన్యూ అధికారులు భారీవర్షాలపై హెచ్చరికలు జారీ చేశారు.

వైరా: వైరాలో జనజీవనం అతలాకుతలమైంది. మునిసిపాలిటీలోని 4,5,9,14 వార్డుల్లో డ్రెయినేజీలు పూడిపోవడంతో రోడ్లపైనే వాననీరు ప్రవహించింది. బ్రాహ్మణపల్లి అగ్రహారంలో సైదాబీ అనే వృద్ధురాలి ఇల్లు మొత్తం నీటమునిగింది. వల్లాపురం సమీపంలోని చిన్న బీరవల్లి బేస్ క్యాంపులోఉన్న నాగపూర్-అమరావతి హైవే రోడ్డు కూలీలను తహసీల్దార్ కేవీ.శ్రీనివాసరావు, ఎంపీడీవో సక్రియ పర్యవేక్షణలో గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా పునరావాస కేంద్రానికి తరలించారు. వైరా ఎస్ఐ పి.రామారావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ధనసరి పుల్లయ్య, వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ, ఏవో మయాన్ మంజూఖాన్ పలు ప్రాంతాల్లో పర్యటించారు.

చింతకాని: మండలంలోని చెరువులన్నీ అలుగులు పారాయి. వంకలు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

బోనకల్: కుండపోత వర్షాలకు పంటలు నీట మునిగాయి. పెద్దబీరవల్లి, చిన్నబీరవల్లి, కలకోట, జానకీపురం, రాయనపేట గ్రామాల వద్ద వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. తహసీల్దార్ ఎం. రమాదేవి, ఎస్ఐ పొదిలి వెంకన్న, గిర్దావర్ షైదిలీ, వ్యవసాయాధికారులు వరద ప్రాంతాలకు వెళ్లి పలు సూచనలు చేశారు.



వేంసూరు: మండలంలోని పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పలు గ్రామాల్లో వరి పొలాలు నీటమునిగాయి.

ముదిగొండ: మండలంలో పంటపొలాలు నీటమునగ్గా ఆ నీటిని తొలగించేందుకు రైతులు ఇబ్బందులు పడ్డారు. పంటలు నష్టపోతామేమో నని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

కల్లూరు: భారీ వర్షాల కారణంగా మండలంలోని చిన్నకోరుకొండి గ్రామంలో చింతల చెరువు, వెంపటి చెరువుల మధ్య రెండు వాగుల నీటి కలయికతో సుమారు 200 ఎకరాల వరి ముంపునకు గురైంది. దీంతో బాధిత రైతులు లబోదిబోమంటున్నారు. జలవనరుల శాఖ డి ప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర రావు, తహసాల్దార్ సాంబశివుడు ఆ పంట లను పరిశీలించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు సుజాత, ఉమామహేశ్వరరావు బాధిత రైతుల నుంచి వివరాలు వివరాలు సేకరించారు.





పగిడేరు ఉధృతిని పరిశీలిస్తున్న సీపీ సునీల్‌దత్, ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే రాగమయి పర్యటన

వాగులు దాటొద్దు : సీపీ

కొణిజర్ల: వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని ఖమ్మం పోలీసకమిషనర్ సునీల్‌దత్ సూచించారు. గురువారం కొణిజర్ల మండలం లాలాపురం, తీగలబంజర మధ్య పగిడేరు ఉధృతిని పరిశీలించారు. చేపల వేటకు వెళ్లొద్దని, చెరువులు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లొద్దన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100, పొలీసకంట్రోల్ 8712659111, కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, 9063211298 నెంబర్లకు సమాచారమివ్వాలన్నారు.



నీట మునిగిన వరి పైరును పరిశీలిస్తున్న డీఏవో పుల్లయ్య



వరద ఉధృతికి నీట మునిగిన వందలాది ఎకరాల వరి పైరు

ఆక్రమణదారుల నుంచి చెరువుకు విముక్తి

- చెరువు 18ఎకరాలు, ఆక్రమణకు గురైంది 8ఎకరాలు
- హద్దులు నిర్ణయించిన రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు



ఆక్రమణకు గురైన తుమ్మలకుంట చెరువు

కారేపల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ఆ చెరువు వైశాల్యం 18 ఎకరాలుపైమాటే, దశాబ్దాల కాలంగా ఆక్రమణకు గురవుతూ వస్తోంది. మిగిలి ఉన్న స్థలం చెరువులోని నీళ్లను చెరువు ఆనకట్టునీళ్ళతో చచ్చిబతికి వరి పంట సాగు చేస్తున్నారు. అయితే వర్షాకాలంలో తుమ్మలకుంట పూర్తి స్థాయిలో నిండినప్పటికి,కబ్జాకు పాల్పడిన పలువురు ఆక్రమణదారులు అనేక పంటలు సాగుచేస్తు కుంటలోనే నిళ్ళను యదేచ్ఛగా వాడుకుంటు తమ పంటలను దర్జాగా సాగు చేసుకుంటున్నారు. తుమ్మల కుంట చెరువు అనేక ఎకరాల భూమి ఆక్రమణకు గురవుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని, పలువురు రైతులు వాపోతున్నారు. ఇదే విషయంపై కొందరు రెవెన్యూ అధికారుల కు,ఐబి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మెరకు మంగళవారం సంబంధిత అధికారులు రెవెన్యూ సర్వేయర్ కిరన్, ఐబి ఏఈ అప్పారావులు తమ సిబ్బందితో కలిసి సర్వేచేశారు. సర్వేలో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి. అనేక మంది ఆక్రమణదారులు సాగు చేసుకుంటున్న భూమితోపాటు, అనేక వ్యవసాయ బావులను గుర్తించారు. గుర్తించిన భూమిలో ఓకటి, రెండు రోజులలో హద్దులు ఏర్పాటు చేస్తామని. ఐబి ఏఈ అప్పారావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుమ్మల కుంటలో చెరువులో ఆక్రమణలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామన్నారు.

గైడ్‌వాల్‌ను నాణ్యతతో మళ్లీ నిర్మించాలి



కూలిన గైడ్‌వాల్‌ను పరిశీలిస్తున్న బొంతు

వైరా, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): వైరా రిజర్వాయర్ ఎడమకాల్వ ఆధునీకరణ పనుల్లో భాగంగా లింగన్నపాలెం బ్రాంచ్ కెనాల్‌లో చేపట్టిన సిమెంట్ గైడ్‌వాల్ కుప్పకూలినందున ఆకాల్వలో నిర్మించిన గైడ్‌వాల్ మొత్తాన్ని పూర్తిగా తొలగించి మళ్లీ నాణ్యతతో నిర్మించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. లింగన్నపాలెం బ్రాంచ్ కెనాల్‌లో కూలిపోయిన గైడ్‌వాల్‌ను గురువారం రైతుసంఘం ఆధ్వర్యంలో ఆయన పరిశీలించారు. రెండో దశ ఆధునీకరణ పనులను రూ.42కోట్లతో చేపట్టారని తెలిపారు. సిమెంట్ గైడ్‌వాల్‌కు స్టీల్ లేకుండా కేవలం సిమెంట్, కంకర కాంక్రీట్‌తో నిర్మించటం వలన 15రోజుల వ్యవధిలో రెండుచోట్ల గైడ్‌వాల్ కుప్పకూలిపోయిందని, మరికొన్నిచోట్ల గైడ్‌వాల్ బీటలు వారిందని పేర్కొన్నారు. అందువలన ఈ సిమెంట్ గైడ్‌వాల్ మొత్తాన్ని తొలగించి నాణ్యతాప్రమాణాలతో స్టీల్ ఉపయోగించి మళ్లీ నిర్మించాలని డిమాండ్ చేశారు. విప్పలమడక మాజీ సర్పంచ్‌లు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్‌పాపయ్య, కొలికొండ వీరభద్రరావు, నాయకులు తోట నాగేశ్వరరావు, మేడా శరాబందీ, గరిడేపల్లి సుబ్బారావు, యనమద్ది రామకృష్ణ, మోతుపల్లి రామారావు, గోసు కృష్ణయ్య, వున్నం రామారావు, పారుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.